

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 21-9-2025 పేజీలు : 23

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

# పెట్టుబడులను ఆకరిస్తున్న విశాఖ




### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విశాఖ సిటీ, సెప్టెంబరు 20, మేజర్ న్యూస్:** పెట్టుబడి దారులను విశాఖపట్నం ఆకర్శిస్తుందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విశాఖపట్నం పెద్దుబడుదాలకు అనుకూలమైన ప్రాంతమని

తరువాయి 2వ పేజీలో

## మొక్కలు నాటి

# పర్యావరణాన్ని కాపాడుకుందాం...



### - సీపీ శంఖబ్రత భాగ్చి

**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “”స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర “” కార్యక్రమాన్ని శనివారం పోలీసు కమిషనరేట్ ఆవరణలో నిర్వహించారు. పోలీసు కమిషనర్‌తో పాటూ ఇతర ఉన్నతాధికారులు మొక్కలను నాటారు.

తరువాయి 2వ పేజీలో



# ఫుట్‌పాత్‌లపై పాగా.. అద్దెలకు జాగా..



- రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి బడ్డీలు ఏర్పాటు
- ఆపరేషన్ లంగ్స్ పేరుతో వాటి తొలగింపు చేపట్టిన జీవీఎంసీ
- 8 జోన్ల పరిధిలో వీధి వ్యాపారులపై కొరడా
- ప్రత్యేకంగా వ్యాపారాలకు జోన్లు ఏర్పాటు చేస్తామని అధికారుల వెల్లడి

2వ పేజీలో



2వ పేజీలో

గడువులోగా

# మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలి

### నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీ వద్దు

వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

# పూర్ణ మార్కెట్ రహదారుల ప్రక్షాళన..



- ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో స్పెషల్ డ్రైవ్..
- ఫుట్ పాత్‌లు , రహదారి ఆక్రమణలు తొలగింపు...

**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** పూర్ణ మార్కెట్ రహదారి ఆక్రమణలపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మరోసారి దృష్టి సారించారు. శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా సిపి పూర్ణ మార్కెట్ రావడంతో అక్కడ పరిస్థితులు చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ వద్ద ఫుట్ పాత్ లు , రహదారులు పైన విచ్చలవిడిగా వ్యాపారాలు చేయడం.. మార్కెట్ కు వచ్చే ప్రజలు ఇబ్బంది పడటం, ట్రాఫిక్ అంతరాయం కలగడం పై కమిషనర్ పోలీసు అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తరువాయి 2వ పేజీలో



6వ పేజీలో

# ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు

- రుషికొండ వద్ద మెగా బీచ్ క్లీనింగ్ అవగాహన ర్యాలీ
- అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటిన అధికారులు

# ఫుట్‌పాత్‌లపై పాగా.. అద్దెలకు జాగా..

### మొదటిపేజీ తరువాయి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పాదచారుల కోసం నిర్మించిన ఫుట్‌పాత్‌ను వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయి. వాహనాల పార్కింగ్‌ల కోసం విడిచిపెట్టిన స్థలాల్లో బడ్డీలు వెలిశాయి. రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న చిరు వ్యాపారులతో రహదారులు ఇరుకు సందుల్లా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్నాయి. ఏళ్ల తరబడి ఈ పరిస్థితులపై జీవీఎంసీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కరూ వీటిని తొలగించే సాహసం చేయలేదు. చిరువ్యాపారుల జీవనాధారం దూరం చేయకూడదని భావించారు. కానీ ఒకవైపు రహదారుల విస్తరణ కోసం ఇళ్లను సైతం తొలగిస్తుంటే.. ఈ చిన్న చిన్న బడ్డీలు, షాపులు అడ్డంకిగా ఉండడం పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో ఇష్టానుసారంగా రోడ్లపై ఆక్రమించి పెట్టుకున్న బడ్డీలపై కొరడా ఝుళిపించాలని నిర్ణయించారు. కౌన్సిల్ తీర్మానం మేరకు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు అవకాశం లేకుండా రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన బడ్డీలు, కంటైనర్లు, ఇతర షాపులను తొలగించాలని చెప్పారు. దీని ప్రకారం సిబ్బంది గత మూడు రోజులుగా నగరంలో రహదారులను ఆక్రమించి పెట్టిన బడ్డీల తొలగింపు ప్రక్రియను చేపట్టారు.

### నైట్ ఫుడ్ కోర్టుపై చర్యలు

వైసీపీ హయాంలో నైట్ ఫుడ్‌కోర్టును ఏర్పాటు చేశారు. వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా ఫుడ్ జోన్ పెట్టాలని నిర్ణయించారు. జైలు రోడ్ లో అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఈ ఫుడ్‌కోర్టును ప్రారంభించారు. ప్రారంభం కేవలం 40 షాపులు మాత్రమే ఉన్నాయి. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఇక్కడ వ్యాపారాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయాయి. ఎటువంటి అనుమతులు లేకుండా 120కి పైగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. దీనిపై గతంలోనే ఒకసారి ఫుడ్‌కోర్టును మూసివేశారు. లైసెన్సులు లేకుండా ఇష్టానుసారంగా వ్యాపారాలు చేయకూడదని వాటిని తొలగించారు. దీంతో గుర్తించిన వారికి కార్డులు ఇచ్చి మళ్లీ ఫుడ్‌కోర్టును ప్రారంభించారు. మళ్లీ కొద్ది రోజులకే అనధికారికంగా షాపులు వెలిశాయి. ఇదే అంశంపై జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాల్లో కార్పొరేటర్లు అనేక సార్లు ప్రస్తావించారు. ఇష్టానుసారంగా షాపులు ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీవీఎంసీకి ఆదాయం రావడం లేదని, కనీస రుసుము పెట్టి లైసెన్సులు ఇవ్వాల్సిన అవసరం ఉందని అనేక సార్లు చర్చించారు. చివరకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో నైట్‌ఫుడ్ కోర్టుతో పాటు నగరంలో రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న బడ్డీలు, ఇతర షాపులన్నింటినీ తొలగించాలని తీర్మానం చేశారు. దీంతో జీవీఎంసీ అధికారులు మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు నగరంలో అందుబాటులో లేని సమయంలో ఈ తొలగింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

### త్వరలోనే ఫుడ్ జోన్లు

ప్రస్తుతం చిరు వ్యాపారుల బడ్డీలు తొలగించడంతో వారి జీవనాధారం దూరమైంది. దీంతో ఇటువంటి వారందరి కోసం ప్రతి ప్రాంతంలో ఖాళీ ప్రదేశాల్లో ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ ఈ వ్యాపారాలను అనుమతులు కూడా మంజూరు చేయనున్నారు. దీనికి కొంత రుసుమును వసూలు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే నైట్‌ఫుడ్ కోర్టు విషయంలో కూడా మరోసారి స్థానికులకే అవకాశం ఇచ్చి వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేసి వ్యాపారాలకు అనుమతులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వీరి నుంచి నిర్ణీత రుసుమును వసూలు చేయాలని భావిస్తున్నారు. తద్వారా ట్రాఫిక్ సమస్యలతో పాటు జీవీఎంసీకి కొంత మేర ఆదాయం సమకూరుతుందన్న ఆలోచనలో అధికారులు ఉన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం...

### మొదటిపేజీ తరువాయి



సీపీ “”స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర “లో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత భాగ్చి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అని, ‘స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనస్సు ప్రశాంతంగా ఉండి ,ప్రతి ఒక్కరూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. నేడు మనం తీసుకునే చర్యలు భావి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం నందు సీపీ గారితో పాటుగా డి.సి.పి (అడ్మిన్) శ్రీ కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్, ఏ.డి.సి.పి(అడ్మిన్), ఏ.డి.సి.పి(ఏ.ఆర్),ఏ.ఓ , ఆర్ఐ లు,మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్టుబడులను ఆకరిస్తున్న విశాఖి

### మొదటిపేజీ తరువాయి

ఫిక్కీ సెంటర్ ఫర్ సస్టైనబిలిటీ లీడర్‌షిప్ మరియు విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తంగా శనివారం నగరంలో ఒ హొటల్ లో నిర్వహించిన పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలు, ఎంఎస్ఎంఈ ల సుస్థిర వృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ పెట్టుబడులపై వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఇది ఎగుమతుల్లో దాదాపు 45% వాటాను కలిగి, 11 కోట్ల మందికి పైగా ఉద్యోగాలను కల్పిస్తూ జిడిపిలో సుమారు 30% వాటాను కలిగి ఉందని మంత్రి కొండపల్లి తెలిపారు. పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలు ఎంఎస్ఎంఈ కార్యకలాపాల్లో చేర్చడం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ మార్పు పోటీతత్వాన్ని పెంచడానికి, స్థిరత్వాన్ని సాధించడానికి, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. జిఎస్టి హేతుబద్ధీకరణతో సహా జాతీయ స్థాయిలో ఇటీవల చేపట్టిన సంస్కరణలను సమర్థించారు. ఎంఎస్ఎంఈ స్కీమ్ మధ్యతరగతికి ఉపశమనం కలిగించడంతో పాటు, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తాయని తెలిపారు.

వ్యాపార సౌలభ్యం కోసం వ్యవస్థలను పునర్నిర్మించడం, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పన తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలంగా యోచిస్తున్నారని చెప్పారు. బంగారం, ఫార్మాస్యూటికల్స్, వస్త్ర పరిశ్రమల కోసం క్లస్టర్-ఆధారిత కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేయడం విశ్వవిద్యాలయాలు, ఆర్థిక సంస్థలు, వెంచర్ క్యాపిటలిస్టులు, ప్రభుత్వ సంస్థలను రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించడం ద్వారా ఒక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడంకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (సిఎంఈజిపి) వంటి ప్రతిపాదిత కార్యక్రమాలకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నమన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలను ప్రోత్సహించడానికి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రోత్సాహక అధికారులు నియమించబడతారని, జిల్లా స్థాయిలో ఛాంబర్ ఆఫ్ కామర్సులు ఏర్పాటు కానున్నాయన్నారు. దీనితో ఎంఎస్ఎంఈ లకు చివరి స్థాయి వరకు మద్దతు, చేయూత, మరియు సమర్థవంతమైన పంపిణీ కల్పించబడతాయని మంత్రి తెలిపారు. జిసిసి సమ్మిట్, ఇండియా ఇ-గవర్నెన్స్ సమ్మిట్, మరియు గ్లోబల్ పార్టనర్‌షిప్ సమ్మిట్ వంటి ప్రధాన అంతర్జాతీయ మరియు జాతీయ కార్యక్రమాలు విశాఖ నగరంలో జరగనున్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ కల్పన, స్టార్టప్‌ల ప్రోత్సాహం, మరియు పారిశ్రామిక ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తుందని, తద్వారా రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంను ఒక ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. సుస్థిరమైన, ప్రపంచ స్థాయిలో పోటీపడే సంస్థలుగా ఎదగడానికి వీలు కలుగుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఎపీఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు మాట్లాడుతూ వాతావరణ మార్పులు, పారిశ్రామిక కాలుష్యం, వ్యర్థ జలాల శుద్ధి, పురుగుమందుల అవశేషాలు వంటి పర్యావరణ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సవాళ్ళు అంతర్జాతీయ వాణిజ్యం మరియు మార్కెట్ పోటీతత్వంలో నిర్ణయాత్మక అంశాలుగా మారాయని తెలిపారు. నాణ్యత మరియు నిబంధనల లోపాలతో భారతీయ ఎగుమతులు అంతర్జాతీయ మార్కెట్లలో తిరస్కరణకు గురైన సందర్భాలు ఉన్నాయని, కాబట్టి ఎంఎస్ఎంఈ లు సుస్థిర విధానాలను అవలంబించడం అత్యవసరమని ఆయన వివరించారు. సుస్థిరత అంటే పర్యావరణ పరిరక్షణకే పరిమితం కాదని, సామాజిక బాధ్యత మరియు సంస్థలు, సంఘాలు, మరియు ప్రపంచ కొనుగోలుదారుల మధ్య నమ్మకాన్ని బలోపేతం చేయడం కూడా ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు అనే లక్ష్యంతో, వ్యవస్థాపకత, స్థిరమైన పారిశ్రామిక వృద్ధి, మరియు ఉద్యోగ కల్పనను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు దూరదృష్టిని తెలియజేస్తుందన్నారు. ఆర్థిక సంస్థలు ఎంఎస్ఎంఈ లకు మరింత సహకారాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సరైన సమయంలో ఆర్థిక సహాయం పోటీతత్వం, ఉపాధి కల్పన, మరియు ఆర్థిక అభివృద్ధికి చాలా కీలకమని చెప్పారు. కార్యక్రమంలో విసిసిఐ అధ్యక్షులు సుదర్శన స్వామి, కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరక్టర్ కె శివరాం ప్రసాద్, సెంట్రల్ బ్యాంక్ డిజియం ఏవి రమణ మూర్తి, జె యస్ డబ్లు పారిశ్రామిక పార్క్ బిజినెస్ ఆఫీసర్ రాజారాం పాయ్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శనివారం ఆయన ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బృహత్ ప్రణాళిక రహదారులు నిర్దేశించిన 9 నెలల గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు మాస్టర్ ప్లాన్ రహదారులు నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. వుడా పార్క్ లో స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీలు జరగనున్న తరుణంలో స్కేట్ బోర్డ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. తదుపరి క్షేత్ర స్థాయిలో అడవివరం - శొంఠ్యాం రహదారి నిర్మాణ పనులను అదేవిధంగా శొంఠ్యాం - గుడిలోవ రహదారి నిర్మాణ పనులను పరిశీలించి పనులను సత్వరమే పూర్తి చేయాలని గుతేదారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ ప్రసాద్, మధుసూదన రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్, ప్రసాద్, సహాయక ఇంజనీర్లు నాయుడు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణ మార్కెట్ రహదారుల ప్రక్షాళన..

### మొదటిపేజీ తరువాయి

ఓసామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రక్షాళన చేయాలని ఆదేశించడంతో అటు ట్రాఫిక్ సిఐ షణ్ముఖరావు, ఇటు వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ , క్రైమ్ సిఐ జి దేవుడు బాబు తమ సిబ్బందితో రంగంలోకి దిగారు. పూర్తిస్థాయిలో రహదారి ఆక్రమణలు తొలగించారు. మరోవైపు ఫుట్ పాత్ ఆక్రమించుకుని కొంతమంది వ్యాపారులు వ్యాపారం చేయడంతో ఫుట్ పాత్ లకు ఆనుకుని ఉన్న దుకాణాలకు వ్యాపారం జరగడం లేదంటూ దుకాణదారులు గత కొంతకాలంగా గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆక్రమణలు తొలగింపు పై వారంతా హర్షం వ్యక్తం చేశారు. వన్ టౌన్ సిఐ జీడి బాబు వద్దకు సదరు వర్తకులు వచ్చి పోలీస్ కమిషనర్ తో పాటు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ ఆక్రమణలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారంతా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఇటువంటివి పునరావృతం కావని సిఐ జీడి బాబు వారికి హామీ ఇచ్చారు.




## సాగునీటి సంఘాల అభివృద్ధికి
# 50 లక్షలు మంజూరు

**- రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు**



దేవరాపల్లి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: రైవాడ ప్రాజెక్ట్ పరిధిలోని 10 సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో కాలువలు అభివృద్ధి పరిచేందుకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కృషితో ప్రభుత్వం 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు తెలిపారు. స్థానిక రైవాడ అతిథి గృహంలో శనివారం సాగునీటి సంఘాల అధ్యక్షులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో 27 పనులు గుర్తించి వాటి పనులు త్వరలో చేపట్టనున్నమని తెలిపారు. కాలువల అభివృద్ధికి 50 లక్షలతో పాటు జిల్లా కలెక్టర్ ద్వారా మరో 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులను 10 సాగునీటి సంఘాలకు సమాన నిష్పత్తిలో అందిస్తామన్నారు. ఈ నిధులు విడుదల కోసం ఆయా సంఘాల పరిధిలో ఆమోదం తెలియజేసి తీర్మానాలు చేయాలన్నారు. రైవాడ జలాశయం అభివృద్ధికి జపాన్ చెందిన జైకా నిధులు మంజూరయ్యాయని జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జలాశయం వైస్ చైర్మన్ బొడ్డు రమాదేవి, వివిధ సాగునీటి సంఘాల అధ్యక్షులు సిమ్మి నాయుడు, రెడ్డి కొండబాబు, గుల్లిపల్లి మురళి, కొమర బాబురావు, చల్లా తాతీయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి :జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 20, మేజర్‌న్యూస్: గ్రామాలను, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అనకాపల్లి మండలం గొలగాం గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను తనిఖీచేసి, మొక్కలు నాటారు. మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసారు. సంపద తయారీ కేంద్రం కార్యకలాపాల గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఇంటినుండి చెత్తను సేకరించి, సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన జీవన ప్రమాణాలు



సాధించుటకు, ఆరోగ్యంగా ఉండుటకు పారిశుధ్యం పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో భాగస్తులై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సర్పంచ్, వార్డు మెంబర్లు వారి పరిధిలో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం, ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం సజావుగా సాగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఇ.సందీప్, మండల అభివృద్ధి అధికారిణి పి.ఆశాజ్యోతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లక్ష్మి, సాయి, నాయుడు తదితరులు హాజరయ్యారు.

## క్యాబినెట్లో సవరించిన 13 గంటల పని విధానం రద్దు చేయాలి




అచ్యుతాపురం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: పని గంటల విధానంలో ప్రభుత్వం ఎనిమిది గంటల నుండి 13 గంటలు పెంచుతూ రాత్రి సమయంలో మహిళలతో పని చేయించేందుకు నిన్న క్యాబినెట్లో కార్మిక చట్టాలను సవరించడం జరిగింది. పనిగంటల పెంపు పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికుల సంక్షేమ మే మా ధ్యేయమని అధికారంలోకి వచ్చి నేడు స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుదారులకు కార్మికుల శ్రమను దోచుకునేందుకు మరింత అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుంది ఫ్యాక్టరీలు చట్టం 1948 సవరణ చేసి సభ ఆమోదం తెలిపింది కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం చట్టాలను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలోకి తొక్కి కార్మికులను మరింత దోపిడీ చేసే విధంగా చట్టాలను సవరించడం దుర్మార్గమని వెంటనే 13గంటల పని విధానం పెంపు, మహిళలకు రాత్రి డ్యూటీలు రద్దు చేయాలని లేదంటే కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రీ నాయుడు నాగేశ్వరరావు పార్వతీ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు .


**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE KAKINADA**

**I.A.No. 865/2025**
**I.A.No. 866/2025**
**I.A.No. 867/2025**
**in ASSR.2382/2020**

Between:
**Mudapaka Nageswara Rao** ...Appellant/Plaintiff
and
**1) Nutalapati Phanishree and Others** ...Respondents/Defendants
**15) Javvadi Raghava Kumar,** S/o. Satyanarayana, aged 51 years, D.No. 49-46-4/5, Akkayyapalem, Visakhapatnam.
**16) Javvadi Ganadheeswara Rao,** S/o. Satyanarayana, aged 48 years, D.No.49-46-4/5, Akkayyapalem, Visakhapatnam.
**17) Javvadi Venkata Rao,** S/o. Satyanarayana, aged 46 years, D.No. 49-46-4/5, Akkayyapalem, Visakhapatnam.
Proposed Parties 15 to 17 Respondents

Take Notice that the Appellant herein filed this appeal against all the respondents for suit claim with a delay of 514 days in filing the Appeal. The Hon'ble court ordered notice to you by way of paper publication and you personally i.e., respondents 15 to 17 to appear or through Advocate on **26-09-2025** to the Hon'ble Court, Kakinada, Kakinada District by **10.30 AM** failing which ex-party orders will be passed.

**G. RAMESH CHANDRA**
**K.N.MAHIPAL,** Advocates,
#8-4-14, Tirumalarao St., Gandhi Nagar, KAKINADA. Cell: 9848032767, 9848486586



**CHANGE OF SURNAME**

KOTTELA RAMALAKSHMI (New name) w/o K Gangayya, previously called KOTTEDA RAMALAKSHMI (Old name)R/o 1-1, Nellipudi,VTC Nakkapalli,P.O. Nakkapalli, Visakhapatnam (Dist)531081 , Andhra Pradesh mobile number - 8367478161, now change my surname from KOTTEDA RAMALAKSHMI (Old name) KOTTELA RAMALAKSHMI (New name) Hence forth I will be called as KOTTELA RAMALAKSHMI (New Name)for all purpose.



**CHANGE OF SURNAME**

KOTTELA GANGAYYA (New name)S/o K Mallikarjun Rao previously called KOTTEDA GANGAYYA (Old name)R/o 1-1, Nellipudi,VTC Nakkapalli,P.O. Nakkapalli, Visakhapatnam (Dist)531081 , Andhra Pradesh mobile number - 8367478161, now change my surname from KOTTEDA GANGAYYA (Old name) KOTTELA GANGAYYA (New name) Hence forth I will be called as KOTTELA GANGAYYA (New Name)for all purpose.


## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన విశాఖ రేంజ్
# డీఐజీ గోపీనాథ్ జెట్టి





నర్సీపట్నం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: గంజాయి అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి (ఐపీఎస్) అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపీఎస్) తో కలిసి నర్సీపట్నం రూరల్ సర్కిల్ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులు, దర్యాప్తు విధానాలు, స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఐ జి మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణా మరియు మత్తు పదార్థాలు వాడేవారిపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. గంజాయి రవాణా మార్గాలపై ఆకస్మిక తనిఖీలు జరపాలని, మత్తు పదార్థాలు వాడేవారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు డీ-అడిక్షన్ సెంటర్లకు ప్రోత్సహించాలన్నారు. రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వారిపై తరచూ కౌన్సిలింగ్ నిర్వహించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజల బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం పంచుకోకుండా జాగ్రత్త పడేలా చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కఠినంగా అమలు చేయాలని సూచించారు. మహిళా రక్షణ చట్టాలు, పోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించి, ప్రతి మహిళకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించాలన్నారు.

శక్తి యాప్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, దాని వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి వాటిని ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

అనంతరం సిబ్బందితో సమావేశమైన ఆయన నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేర నిరోధక చర్యల్లో చురుకుగా ఉండాలని సూచించారు. సిబ్బంది సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, ఎస్సై పి.రాజారావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పర్యావరణం కాపాడుదాం మొక్కలు నాటుదాం



**భోగాపురం, సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పాడు చేస్తున్న ప్రతి ఒక్కరం మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని భోగాపురం ఎక్సైజ్ సీఐ రవికుమార్ సూచిం చారు. శనివారం భోగాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ఉపా ధ్యాయులు విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. విద్యార్థు లకు చదువుతోపాటు అన్ని అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మన భూమిని, మన పర్యావరణాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

## కనక మహాలక్ష్మిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని హై కోర్ట్ జడ్జి చీమలపాటి రవి, జిల్లా జడ్జి ఎం.బబితా శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.శ్రీనివాస్, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రాలతో అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో కోర్టు భవనం నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు.

## ప్రతి ఒక్కరూ చెట్లను దత్తత తీసుకోవాలి

**– వీలు కాకుంటే టెర్రస్ గార్డెన్‌ను ప్రోత్సహించండి – నగర ప్రజలకు కలెక్టర్ రామసుందర్ రెడ్డి పిలుపు**



**విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** పెరుగుతున్న వాతావరణ కాలుష్యానికి కళ్లెం వేసేందుకు ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి దత్తత తీసుకోవాలని, వీలు కాని పక్షంలో టెర్రస్ గార్డెన్ ను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రింగ్ రోడ్డు సమీపంలోని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నటరాజ్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, చెట్ల సంరక్షణలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, పాఠశాలలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెట్లు నరికివేయడం వలన పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చదనం పెంపొందించక పోతే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## డ్రోన్ సాంకేతికతతో పిచికారి వలన రైతులకు ఎంతో మేలు



**బాడంగి, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ యూనిట్ పరిదిలో గల భీమవరం గ్రామంలో శనివారం డ్రోన్ సాంకేతి కతతో పలుపత్ర ద్రావణం పిచికారి నిర్వహించారు. యామల రాములు పొలంలో మొదటిసారిగా ఆధునిక విధానంతో పిచికారి చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి.తులసి, ఎల్.వన్.వై. ఈశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వలన రైతులకు సమయం, ఖర్చు గణనీయంగా ఆదా అవుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో సమానంగా ద్రావణం పిచికారి చేయవచ్చు. ఈ విధానం వలన రైతుల శారీరక శ్రమ తగ్గి, పంట ఉత్పాదకత పెరగడానికి తోడ్పడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్పతిరుపతినాయుడు ఐసిఆర్‌పిలు టీ. కుమారి, ఎస్. భవాని, ఎస్. సింగర్, జి.గౌరమ్మ, ఎం.పూర్ణమ్మలు మరియు గ్రామంలోని రైతులందరూ సక్రియంగా పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల పెన్ డౌన్



**చీపురుపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు సంఘం ప్రతినిధులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక దస్తావేజు లేకరులు నిరసన వ్యక్తం చేస్తూ సబ్ రిజిస్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ లో కొత్త పద్ధతులు తీసుకురావాడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని లేఖరులు ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక లోపాలతో రిజిస్ట్రేషన్ లు కూడా ఆలస్యంగా జరిగి వినియోగదారులకు సమయం వృధావుతుందని తెలిపారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు సంఘం ప్రతినిధులు కాశీ, గంట్యాడ విష్ణు, సూరిబాబు, అల్లం షణ్ముఖ, అరవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ రామ్మోహన్ రావు



**బాడంగి, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని పాల్తేరు గ్రామంలోని ఎరువులు షాపును శనివారం ఆర్డిఓ రామ్మోహనరావు పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులందరికీ సమానంగా ఎరువులు అందేలా అధికారులు పర్యవేక్షణ చేశారు. ఎరువులు తగినంతగా లభించకపోతాయే మోనన్న రైతుల ఆందోళనా చెందవద్దని అధికారులు పారదర్శకంగా పంపిణీ చేస్తారు అని చెప్పారు. యూరియా పంపిణీలో ఎటువంటి అవక తవకలు జరగకుండా వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు రైతులకు యూరియా సరఫరా సజావుగా కొనసాగుతున్నదని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఎవరైనా యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహసిల్దార్ కె.వరప్రసాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి జి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**– నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ సరోజిని, కమిషనర్ జయరాం**



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండొచ్చని ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ టి.జయరాం వెల్లడిం చారు. నగరపంచాయతీ పరిధి గాంధీనగర్ కాలనీలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరూ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తడి పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్రజలు, సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమాభాస్కర్, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, జనా ప్రసాద్, అప్పికొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు కస్టమర్లకు మెసెంజర్ సేవలు అమూల్యం



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** స్థానిక స్టేట్ బ్యాంకు లో మెసెంజర్ గా పనిచేస్తున్న జగదీశ్ రోజూ వివిధ పనుల మీద వచ్చే కస్టమర్లకు అందిస్తున్న సేవలు అమూల్యం అని మేనేజర్ నాగరాజు కొనియాడుతూ సిబ్బంది ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీరోజు సమయాన్ని పాటిస్తూ బ్యాంకు నిబంధనల మేరకు యోనో డౌన్ లోడ్, కేవైసీ,పాస్ బుక్ ప్రింటింగ్ మరియు వివిధ యాప్ లు అప్లోడింగ్, పిన్ జనరేషన్, లోన్ ఫైలింగ్, డే బుక్,వోచర్ ఫైలింగ్ వంటి పనుల్లో చేస్తున్న సేవలు గుర్తించి సత్కారం చేస్తున్నట్లు వివరించారు. ఇలాగే మరిన్ని సేవలు కొనసాగించి బ్యాంకు పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, క్యాష్ ఇంచార్జి హరికృష్ణ,సిబ్బంది లక్ష్మం నాయుడు,ధర్మారావు,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవహారశైలి మారితేనే పరిశుభ్రత నిలుస్తుంది

## కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 20 మేజర్‌న్యూస్:** పరిశుభ్రత కార్యక్రమాలు ఒకరోజు చేస్తే సరిపోవు, ప్రజల వ్యవహార శైలి, ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే ఫలితం కనిపిస్తుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ - ప్రభుత్వం వైద్య కళాశాల విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత విద్యార్థులతో మాట్లాడుతూ బయోమెడికల్ వ్యర్థాలు అత్యంత ప్రమాదకరమైనవి. వాటిని వేర్వేరు వర్గాలుగా వేరు చేయడం అలవాటు కావాలి. ఆసుపత్రిలో చదువుతున్న మీరంతా మరింత బాధ్యతతో ఉండాలన్నారు. దేశంలో రాష్ట్రంలో రోజుకు రెండుసార్లు చెత్త సేకరణ జరిగినప్పటికీ రోడ్లపై చెత్త కనిపిస్తూనే ఉందని, కానీ తాను అధికారికంగా పారిస్‌లో పర్యటించినప్పుడు వారానికి రెండుసార్లు మాత్రమే చెత్త సేకరణ చేసినా పరిశుభ్రత కనిపిస్తోందని స్వయంగా చూశానని ఉదాహరణగా చూపారు. ఇది ప్రజల ప్రవర్తనలో మార్పు వల్లే సాధ్యమైంది. మనమూ అలాంటి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత కార్యక్రమాలు ఒక్కరోజు చేసే కార్యక్రమం సరిపోదు, ప్రతిరోజు చెత్త మేము రోడ్డు మీద వేయకూడదు అని అనుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. క్యాంపస్ పరిశుభ్రత అందరి బాధ్యత :అనంతరం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిజిహెచ్ ఆవరణంలో మొక్కలు నాటారు. విద్యార్థులతో చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి ఆరు నెలలు దానిని సంరక్షించాలని సూచించారు. క్యాంపస్లో వీధి కుక్కల బెడద ఉందని, మహిళా విద్యార్థుల హాస్టల్‌లో లెగ్ ఆపరేటెడ్ డస్ట్‌బిన్స్ సరిపడా ఏర్పాటు చేయాలని, లోపల ఇంటర్నెట్ రావడం లేదని విద్యార్థులు తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మెడికల్ కాలేజ్ ఆవరణలో కలియ తిరుగుతూ డ్రైనేజీ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు చూపించిన సమస్యలను స్వయంగా గమనించి పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాలికల వసతి గృహంలో వారితో కలసి భోజనం చేశారు .క్యాంపస్ పరిశుభ్రతను కాపాడుకోవడంలో విద్యార్థులు, సిబ్బంది ముందడుగు వేస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అప్పలనాయుడు, ఆర్ ఎం ఓ డాక్టర్ సుభాషిని, జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతు సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాలు పరిశుభ్రత నిరంతర ప్రక్రియగా అలవరుచుకోవాలి

## పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు




**పలాస, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రత నిరంతర ప్రక్రియగా అలవరుచుకోవాలి అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు.స్వచ్ఛభారత్ 2025 లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.చెత్త వేసే ప్రదేశాలను శుభ్రం చేసి,మరల అక్కడ చెత్త పునరావృతం కాకుండా బ్యూటిఫికేషన్ చేయడంలో భాగంగా రంగు రంగుల ముగ్గులు వేసారు.అక్కడ ఎవరూ కూడా మళ్ళీ చెత్త వేయరాదనే భావనను ప్రజలకు కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని కమిషనర్ రామారావు అన్నారు.ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఏపీ కార్యక్రమం క్రింద పలాస, కాశీబుగ్గ జంట పట్టణాలలోని ఐ లవ్ పలాస జంక్షన్ వద్ద నెహ్రూ పార్క్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.కాశీబుగ్గ సంత మైదానం వద్ద శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు,పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలతో కలసి ప్రజలలో చైతన్యం కల్పించడానికి ర్యాలీని నిర్వహించారు.జీడి పిక్క బొమ్మ సెంటర్ పలాస వద్ద స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని దీనిని ప్రతివారు తమ తమ ఇంటి నుంచే మొదలు పెట్టాలని, కాలువలలో,రోడ్లపైన,బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయరాదని,అలాగే సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధాన్ని అందరం కలిసి అమలు చేయాలని కమిషనర్ ప్రజలను కోరారు.

# తిరుపతి రాజమండ్రి మధ్య కొత్త విమాన సర్వీసు




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి, భారత ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య ప్రయాణ దూరం మరింత సంక్షిప్తం అయిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. అల్లయన్స్ ఎయిర్ సంస్థ ఈ అక్టోబర్ 1 న తొలి విమానంతో ఈ మార్గంలో సేవలు ప్రారంభించనుందని తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ను విడుదల చేశారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణాన్ని ఉదయం 10:15 గంటలకు ప్రారంభిస్తుంది. అక్టోబర్ 2 నుండి ప్రతీ వారం మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో సేవలు ఉంటాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 09:25కు తిరుపతి నుండి రాజమండ్రికి విమానం బయలు దేరి, ఉదయం 09:50కు తిరుగు ప్రయాణం సాగుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే అనేక మంది భక్తులకు ఉపయోగపడనుంది. ఈ సర్వీసు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్" ఆలోచనకు అనుగుణంగా ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఇంత మంచి సర్వీసు ప్రారంభించిన అల్లయన్స్ ఎయిర్‌కి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఇంకోవైపు తాజా సర్వీసు ప్రారంభం పట్ల ఇటు రాజమండ్రి, అటు తిరుపతి వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు కృషికి ధన్యవాదాలు తెలిపారు.

# హిరమండలంలో విశ్వకర్మ త్రిరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

## -కమిటీ సభ్యులకు 20,000/- వేలు విరాళం అందజేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు



**హిరమండలం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** హిరమండలం మేజర్ పంచాయితీ పరిధిలో శ్రీ కామాక్షి స్వర్ణకార సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న శ్రీమద్విరాట్ విశ్వకర్మ త్రిరాత్రి పూజ మహోత్సవంలో విశ్వబ్రాహ్మణ సంగం వారి ఆహ్వానం మేరకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించుకొని, విశ్వకర్మ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకి 20,000/- వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% విశ్వకర్మ స్వామి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నానని.మన సమాజం ఐకమత్యంతో ముందుకు సాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వకర్మ త్రిరాత్రి పూజలు సామాజిక సమైక్యతకు ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, విశ్వకర్మ సమాజ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళయరాజా మ్యూజిక్ పోస్టర్ ఆవిష్కరణ




**నందిగాంటెక్కలి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు క్యాంపు కార్యాలయం లో గల్ఫ్ జర్నలిస్ట్ వాసుదేవరావు మిత్రులు, మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,ప్రగడ విశ్వేశ్వరరావు, లబ్బ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో ఈ మహా మ్యూజికల్ ఈవెంట్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు అచ్చెన్నాయుడు , పలాస నియోజకవర్గం శాసన సభ్యులు గౌతు శిరీష , ఇచ్ఛాపురం ఎ.మ్మె.ల్యే శ్ బెందాళం అశోక్ , విశాఖపట్నం తూర్పు ఎ.మ్మె.ల్యే వెలగపూడి రామకృష్ణబాబు ,విశాఖపట్నం వెస్ట్ ఎ.మ్మె.ల్యే గణబాబు ఆవిష్కరించారు. ఎన్నడూ చూడని కనివిని ఎరగని రీతిలో మ్యూజిక్ మాంత్రికుడు ఇళయరాజా గారి సారథ్యంలో సుమారు 50 వేల మంది ప్రేక్షకుల మధ్య ఈ కార్యక్రమం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ విశ్వేశ్వరరావు , లబ్బ శ్రీనివాస్ గౌడ్, గల్ఫ్ జర్నలిస్ట్ వాసుదేవరావు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్డున పడిన చిరు వ్యాపారులు



తగరపువలస, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: తగరపువలస కొన్ని సంవత్సరాలు గా రోడ్డు పక్కన చిరు వార్తకం చేసుకొని జీవనం సాగిస్తున్న ప్రజలు ఈ రోజు రోడ్డున పడ్డారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారి జీవనోపాధి పై పెద్ద సమస్య తీసుకోని వచ్చింది ఈ ప్రభుత్వం. దీనిపై రోడ్డుపై సిరి వ్యాపారులపై జీవీఎంసీ అధికారులు పోలీసుల సహకారంతో తమ జీవన ఉపాధి బడ్డీ కొట్టులు తోపుడు బళ్ళు తొలగించడంపై రోడ్డు సైడ్ లో బ్రతుకుతున్న అనేక కుటుంబాలు ఈరోజు రోడ్డును పడుతున్నాయని ప్రజలు కార్మికులు ఆందోళన చెందుతున్నారు వారందరికీ నష్ట పరిహారం చెల్లించి వేరే చోట కొట్టుల్లో పెట్టుకునే అవకాశం కల్పించాలని సిఐటియు డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా వారందరికీ సిఐటియు భీమిలి జోన్ సెక్రెటరీ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ దగ్గరలో ఉన్న బండి కొట్టులు తొలగించడం పై నిరసన తెలియజేస్తూ అధికారులని నిలదీయడం జరిగింది! ఇది చాలా దుర్మార్గం అని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 30 సంవత్సరాల నుండి ఈఎస్ఐ హాస్పిటల్ గోడ కానుకొని సుమారు 60 కుటుంబాల నివాసం ఉంటున్నాయని మున్సిపాలిటీ పన్ను విద్యుత్తు కనెక్షన్లు ఉన్నప్పటికీ బలవంతంగా దుర్మార్గంగా బడ్డీ కోట్లు తొలగించడం అన్యాయమని! వారందరికీ ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని! జీవీఎంసీ అధికారులని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు! నష్టపోయిన సిరి వ్యాపారస్తులు అందరూ సోమవారం జీవీఎంసీ కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసన ధర్నా ఉంటుందని అందరూ హాజరు కావాలని! ఆయన పిలుపునిచ్చారు! ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నేలత రాము మెకానికల్ షాపులు సంఘం నర్సింగరావు కనకరాజు నాయుడు తదితర నష్టపోయిన కార్మికులందరూ పాల్గొన్నారు.

# ఓటిపి విధానాలకు వ్యతిరేకంగా దస్తావేజు లేఖర్ల నిరసన



భీమిలి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: భీమిలిలో రెండు రోజులపాటు దస్తావేజులేఖర్ల పెన్డౌన్ కార్యక్రమం. రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా రిజిస్ట్రేషన్ చేసే సమయంలో రిజిస్ట్రేషన్ తయారీ కొరకు మరియు స్లాట్ బుకింగ్ కొరకు క్రయ,విక్రయదారులు తమ ఫోన్ నెంబర్లు ఇచ్చి ఆ ఫోన్లకు వచ్చిన ఓటీపీలను చెప్పవలసి ఉంటుంది. దీని కారణంగా క్రయ విక్రయదారులు సైబర్ నేరాలకు భయపడి తమ ఫోన్లకు వచ్చిన ఓటీపీలను చెప్పటానికి ఇష్టపడటం లేదు అందువలన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు దస్తావేజు తయారీ తీవ్ర జాప్యానికి గురవుతుంది. దీనివలన అటు ప్రజలు ఇటు దస్తావేజు లేఖర్లు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నందున సదరు విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ శుక్రవారం, శనివారం దస్తావేజులేఖర్లు పెన్డౌన్ చేసి నిరసన తెలియజేశారు. వీరికి సంఘీభావంగా స్టాంప్ వెండర్లు కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో భీమునిపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు రిజిస్ట్రేషన్ శుక్రవారం ఒక్కటి కూడా జరగలేదు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ దస్తావేజు లేఖరులు బేతా లక్ష్మి ,సాయి శ్రీనివాస్, భాను ప్రకాష్ , అడిదం కిషోర్, కోట వాసు, ఎన్ గోవిందరావు, గణేష్, కంచర్ల కామేష్, వి.వి సుబ్రమణ్యం, స్టాంప్ వెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సేవలే లక్ష్యం కావాలి

**- ఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలన్న లక్ష్యంతో పని చేయాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులకు సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి దిశానిర్దేశం చేశారు. ఏపీఈపీడీసీఎల్ సాగర్ నగర్ ట్రైనింగ్ సెంటర్‌లో, ఐఐఎం విశాఖపట్నం సహకారంతో మూడు రోజుల పాటు "ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ మేనేజింగ్ పీపుల్" అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ.. "ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అధికారుల నైపుణ్యాలను పెంపొందించి, సిబ్బందితో పాటు వినియోగదారులకు మరింత చేరువ కావడానికి దోహదం చేస్తాయి" అని అన్నారు. కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ అండ్ హెచ్.ఆర్.డి డైరెక్టర్ డి.చంద్రం, ఐఐఎం ప్రోగ్రామ్ డైరెక్టర్లు ప్రొఫెసర్ హ్యాపీ పాల్, ప్రొఫెసర్ అనుపమ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీ నవరాత్రుల పందిరి రాట



ఆరిలోవ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: జీవీఎంసీ జోన్-3 ఎమ్మెస్ఎఫ్ ఆఫీస్ లో పారిశుధ్య వాహనాల డ్రైవర్స్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల రాట ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ నిమజ్జనా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ రాయి అప్పాజీ, సెక్రెటరీ బుడుమూరి ఆనంద్, ఎమ్మెస్ఎఫ్ ఇంచార్జ్ బుడుమూరిసత్యనారాయణ,శానటరీ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాస రావు,ఎఇ ప్రసాద్,వెహికల్ ఇంచార్జ్ స్వామి, ఆనంద్,శ్రీను, లక్ష్మీ, అమిద్, డ్రైవర్స్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

### మెడి కవర్‌లో

# క్యాన్సర్ క్యూర్ వార్షిక కాన్ఫరెన్స్ ప్రారంభం




ఆరిలోవ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: క్యాన్సర్ క్యూర్ ట్రస్ట్, సంకల్ప్ ట్రస్ట్, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 2వ క్యాన్సర్ క్యూర్ వార్షిక ఆంకాలజీ కాన్ఫరెన్స్ ను రాడిసన్ బ్లు విశాఖ లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా డి ఆర్ డి ఓ చైర్మన్ జి. సతీష్ రెడ్డి, నీరజా ఐ.ఎఫ్. సి, డీన్, జీవిపి మెడికల్ కాలేజ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ సుబ్బారావు హాజరయ్యారు. ప్రముఖ నిపుణులు డా. రఘునాథ్ రావు, డా. సుమన్ చక్రబోర్తి ముఖ్యోపన్యాసాలు చేశారు. సమాజంలో క్యాన్సర్ సంరక్షణకు విశేష కృషి చేసిన వ్యక్తులు సంస్థలను కాన్ఫరెన్స్ లో ఘనంగా సత్కరించింది. క్యాన్సర్ క్యూర్ ట్రస్ట్ చైర్మన్, కాన్ఫరెన్స్ కన్వీనర్ డా. రమావత్ దేవ్ మాట్లాడుతూ "ప్రెసిషన్ ఆంకాలజీ భవిష్యత్తు కాదుఇది వర్తమానం, మనం కలిసికట్టుగా రోగి సంరక్షణను మార్చగలము" అన్నారు. రెండు రోజుల ఈ కాన్ఫరెన్స్ శాస్త్రీయ సమావేశాలు, ఇంటరాక్టివ్ వర్కుషాప్, బహుళ శాస్త్రవేత్తల ప్యానెల్లు ఉంటాయి. . దేశీయ, అంతర్జాతీయ ఆంకాలజిస్టులు, శస్త్రచికిత్స నిపుణులు, రేడియాలజిస్టులు, పరిశోధకులు, పాలసీ మేకర్లు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

# మధురవాడ జోన్ 2లో కొనసాగుతున్న ఆపరేషన్ లంగ్స్




మధుర వాడ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 20: ఆపరేషన్ లంగ్స్ లో భాగంగా మధురవాడ ప్రధాన కూడళ్ళలో బడ్డీలు, రహదారుల్లో ఏర్పాటు చేసిన బోర్డులు తొలగింపు మూడోరోజు శనివారం కొనసాగుతున్నాయి. ఆపరేషన్ లంగ్స్ లో మూడోరోజు జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలతో జోన్2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి సూచనలతో జోన్2 పట్టణ ప్రణాళిక విభాగ అధికారిని శ్రీ లక్ష్మీ మొక్కపోణి ధైర్యం తో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా సచివాలయం సిబ్బంది సహకారంతో అలుపులేకుండా తొలగింపు చర్యలు చేపడుతున్నారు. మూడు రోజులుగా అధికార కూటమి ప్రభుత్వ నేతల నుండి చిరు వ్యాపారులు నుండి, విపక్షాల నేతల నుండి ప్రజల నుండి వచ్చే ఎన్నో ఒడుదుడుకులను తట్టుకుని ఆమె ఆపరేషన్ లంగ్స్ సక్రమంగా నిర్వహిస్తున్నారు అని విశాఖలో జోన్2 అభివృద్ధే ధ్యేయంగా ఆమె విధులు నిర్వహిస్తున్నారని తోటి సిబ్బంది కొనియాడారు.

# ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు

విశాఖ సిటీ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరిస్తూ విశాఖ పట్నం వ్యాపితంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలలో అధికారులు, సిబ్బంది శనివారం ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర్ ప్రసాద్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలను, ర్యాలిలను ఉత్సాహంగా చేపట్టారు. మూడో శనివారం థీమ్ కు అనుగుణంగా గ్రీన్ ఏపీ నినాదంతో పలు చోట్ల మొక్కలు నాటారు. మరికొన్ని చోట్ల మొక్కలు పంచిపెట్టారు. పచ్చదనం పెంపు, హరిత వనాల రక్షణ, సంరక్షణకు అనగుణంగా పలు రకాల చర్యలు చేపట్టారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండ వద్ద పర్యాటక, జీవీఎంసీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విభాగాల ఆధ్వర్యంలో మెగా బీచ్ పరిశుభ్రత చేశారు. గ్రీన్ ఏపీ నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే కొమ్మాది క్రీడా మైదానంలో శిక్షకులు, క్రీడాకారులు మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తి నింపారు. కేజీహెచ్ ఆవరణంలో మొక్కలు నాటిన వైద్యాధికారులు, వైద్యులు స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని కాపాడుతూ ప్రతిజ్ఞ చేశారు. సచివాలయాల జిల్లా నోడల్ అధికారి ఆధ్వర్యంలో గండిగుండం గ్రామ పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీఎంఎస్ఐడీసీ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ వెల్ఫేర్, డీఆర్డీఏ, పంచాయతీ రాజ్ విభాగాల పరిధిలో, జిల్లా కలెక్టరేట్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## విశాఖలో నిర్వహిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్స్ సందర్శించిన ఢిల్లీ టీం రితీష్ చరణ్



**మధురవాడ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్లను హెడ్ ఆఫీసు ఢిల్లీ నుండి రితీష్ చరణ్ విశాఖపట్నం జిల్లాలో ఉన్న పలు కామన్ సర్వీస్ సెంటర్లను శుక్రవారం పరిశీలించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సర్వీసుల గురించి మరియు నిర్వహణలో ఏమైనా సమస్యలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుల అభ్యర్థనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం సర్వీసులు ఇంటిగ్రేషన్ మరియు ఆధార్ పర్మినెంట్ సెంటర్ లు ఇప్పించే విధంగా కామన్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫీస్ మేనేజ్మెంట్ దృష్టికి ఈ ప్రతిపాదనలను తీసుకెళ్తామని చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు అల్లు జగదీష్, సంతోష్ కుమార్ కో ఆర్డినేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో

## మరింత బలంగా విద్యా వ్యవస్థ

### భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మరింత బలంగా విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకు వచ్చిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. దివీస్ లాబొరేటరీస్ సౌజన్యంతో ఆనందపురం హైస్కూల్ విద్యార్థులకు సైన్స్ కిట్లను శనివారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ అమలు చేస్తూ జరిపిన 16,347 మంది టీచర్లు నియామకం ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న అంకితభావాన్ని తెలియ జేస్తోందన్నారు. 2014 – 19 లో టీడీపీ హయాంలో తాను విద్యాశాఖ మంత్రిగా మూడు డీఎస్సీలను నిర్వహించామని, ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో చంద్రంపాలెం హైస్కూల్ సహా నియోజకవర్గంలో 28 హైస్కూల్స్ లో ఏఐ ల్యాబ్స్, రోబోటిక్స్ శిక్షణకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఆనందపురం హైస్కూల్ లో డైనింగ్ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున కల్పించే సౌకర్యాలు వినియోగించుకుని ఉన్నత స్థానానికి చేరుకోవడం ద్వారా చదువుకున్న విద్యా సంస్థలకు గౌరవం తీసుకురావాలన్నారు. ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థానం చేరుకునేలా ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, తర్వాత తరానికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. చదువు పూర్తయ్యాక జిల్లా కలెక్టర్ గానో, ఫార్మా కంపెనీ అధినేతగానో, అంతర్జాతీయ క్రీడాకారుడిగానో, సి.ఇ.ఓ. గానో స్థిరపడి మళ్లీ ఇదే స్కూల్ కు అతిథిగా రావాలని సంకల్పం తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 44 హైస్కూల్స్ లో విద్యార్థులకు రూ.80 లక్షల విలువైన సైన్స్ కిట్ లను అందజేశారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దివీస్ జీఎం వై.ఎస్. కోటేశ్వరరావు, డీజీఎం జగదీష్, మేనేజర్ సురేష్, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, ఎంపీడీఓ జానకి, ఎమ్మార్వో శ్రీనుబాబు, హెడ్ మాస్టర్ కామేశ్వరరావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, భీమిలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ విముక్త భారత్ లక్ష్యమే ప్రధాని మోడీ ధ్యేయం




**పద్మనాభం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్,శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండలం ఆధ్వర్యంలో జరిగిన హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ఆవరణలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అల్లు నిహారిక నేషనల్ ఫ్యాకల్టీ హెచ్ పి వి వ్యాక్సినేషన్ శిక్షకురాలు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెజైనర్ సర్జరీస్ కమిటీ వీరు విద్యార్థులు,తల్లిదండ్రులకు హెచ్ పి వి వ్యాక్సిన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ఈ ముఖద్వారాన్ని సర్వేక్స్ అంటారని తెలిపారు. దేశంలో ప్రతి గంటకు 9 మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్వో లెక్క ప్రకారం దేశములో ప్రతి ఐదుగురిలో భారతావనిలో ఒకరికి ఈ వ్యాధి కలదని అన్నారు 20 సంవత్సరాలుగా అమెరికా,లండన్,ఫ్రాన్స్,రష్యా మొదలు అనేక దేశాలలో రీసెర్చ్ చేశారని. ఈ వ్యాక్సిన్ అమలులో ఉన్నదని 9 నుంచి 15 సంవత్సరాలు వయసుగల బాలికలకు ఆరు నెలల లోపల రెండుసార్లు వ్యాక్సిన్ వేయాలని, దీనివలన వీరికి భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ అనే వ్యాధి సంక్రమించదని అన్నారు. మనదేశంలో సంవత్సరము నకు1,23,907 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. 15 నుంచి 26 సంవత్సరములు గల వారికి మూడు డోసులు ఇవ్వాలని అన్నారు ఈ వ్యాక్సిన్ వేసుకున్నట్టువలన ఏ టువంటి అనారోగ్య సమస్యలు,తల ఎత్తవని తెలియజేశారు.

## గాజువాక హై స్కూల్ రోడ్లో కార్డన్ అండ్ సెర్చ్





**గాజువాక, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** గాజువాక శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. గాజువాక హై స్కూల్ రోడ్ లో గురువారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడు గంటల వరకు తనిఖీలు చేపట్టారు. 45 వాహనాలను సీజ్ చేశారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న ఎర్రబెల్లి భద్రరాజు ఇంటికి తనిఖీ చేసి 60 బీరు బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో క్యాన్సర్ సెంటర్‌లో ప్రపంచ బోన్ మేర్రో దినోత్సవం

**ఆరిలోవ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** అపోలో క్యాన్సర్ సెంటర్ ఆరిలోవ, విశాఖపట్నం ఆధ్వర్యంలో దత్రి బ్లడ్ స్టెమ్ సెల్ రిజిస్ట్రీ సహకారంతో ఎముక మజ్జ దాతల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం క్యాన్సర్, ఇతర క్లిష్టమైన వ్యాధులతో పోరాడుతున్న రోగులకు ఆశను కలిగించేందుకు, స్టెమ్ సెల్ దానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడానికి నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానాంశం ఒక విజయవంతమైన ట్రాన్స్ ప్లాంట్ గ్రహీత, దాత మధ్య సంభాషణ. వారు తమ అనుభవాలను, ధైర్యాన్ని, కరుణను కోలుకున్న తీరును పంచుకున్నారు. ఒక్క స్వార్థం లేని నిర్ణయం ఒక ప్రాణాన్ని ఎలా కాపాడుతుందో వారి ప్రయాణం తెలియజేసింది. ఈ సందర్భంగా దాత, గ్రహీత ఇద్దరినీ వారి స్ఫూర్తిదాయకమై సహకారానికి అభినందించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్య నిపుణులు మాట్లాడుతూ 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు స్వచ్ఛంద స్టెమ్ సెల్ దాతలుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక బుగ్గ స్వాబ్ పరీక్ష ఒక రోజు ఒక వ్యక్తిని "ఆశా కిరణం"గా మార్చగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు సీనియర్ కన్సల్టెంట్ రాకేష్ రెడ్డి బోయా, మెడికల్ హెమాటో ఆంకాలజీ డాక్టర్ ప్రదీప్ , డా. పి. రవీంద్ర కుమార్ , డా. జి. వేణి ప్రసన్న, సర్వీస్ లైన్ మేనేజర్ డా. సంతోషి మాధురి ,డా. కృష్ణ ప్రసాద్, జె. రామచంద్ర పాల్గొన్నారు.



## NARSIPATNAM MUNICIPALITY

### TENDER NOTICE

Roc. No. 448/2020/E1 — Dated: 19-09-2025

Narsipatnam Municipality inviting the following
Tenders on 'e'-procurement Platform under DMFT funds, VMRDA Grant, 15th FC Grant & General fund

| Sl. No. | Grant Name and No of works | Tender Call | Total Value | Download Starting Date & Time | Download Ending Date & Time |
|---|---|---|---|---|---|
| 1 | 58 Works (VMRDA Grant) | 1st Call | Rs.352.00 Lakhs | 20-09-2025 by 10.00 am | 04-10-2025 by 04.30 pm |
| 2 | 01 Work(DMFT Fund) | 5th Call | Rs.1.00 Lakh | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |
| 3 | 02 Works (VMRDA Grant) | 6th Call | Rs.12.60 Lakhs | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |
| 4 | 01 Work(15th FC Grant) | 1st Call | Rs.10.00 Lakhs | 20-09-2025 by 11:00 AM | 04-10-2025 by 04:30 PM |
| 5 | 04 Works(15th FC Grant) | 3rd Call | Rs.5.75 Lakhs | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |
| 6 | 02 Works(15th FC Grant) | 5th Call | Rs.9.45 Lakhs | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |
| 7 | 03 Works(General Fund) | 1st Call | Rs.10.05 Lakhs | 20-09-2025 by 11:00 AM | 04-10-2025 by 04:30 PM |
| 8 | 03 Works(General Fund) | 2nd Call | Rs.7.50 Lakhs | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |
| 9 | 07 Work(General Fund) | 4th Call | Rs.15.55 Lakhs | 20-09-2025 by 11:00 AM | 29-09-2025 by 04:30 PM |

For details logon to https://tender.apeprocurement.gov.in/
**Contact Ph. No.9494189575, 7702495544**

Sd/- **J. Surendra,**
Commissioner,
Narsipatnam Municipality




## సెలవులతో స్వగ్రామాలకు తరలి వెళ్లిన విద్యార్థులు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** ఈనెల 22 నుంచి ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో గుమ్మలక్ష్మీపురం మండలంలోని చదువు తున్న విద్యార్థులు శని వారం తల్లిదండ్రులతో కలిసి తమ స్వగ్రామాలకు వెళ్లారు. భద్రగిరి పి.టి.జి, ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు సమీప గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఇంటికి పయనమయ్యారు. వందలాది మంది విద్యార్థులు ఒక్కసారిగా ఆటోలు, బస్సులు ఎక్కడంతో కిక్కిరిశాయి. పాఠశాలలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## సమష్టి కృషితో స్వచ్ఛ పార్వతీపురం సాధ్యం

### – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి




**పార్వతీపురం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారుల సమష్టి కృషితోనే స్వచ్ఛ పార్వతీపురం సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం బెలగాంలోని చర్చి వీధిలో గల మునిసిపల్ పార్కు వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ పార్వతీపురం కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, మొక్కలను నాటి, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రపై అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ పార్వతీపురం ఒక్క రోజు కార్యక్రమంతో సరిపోదని, ఇది అలవాటుగా మారాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ తమ ఇంటి పరిసరాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలను పరిశుభ్రంగా ఉంచినపుడే స్వచ్ఛ పార్వతీపురం సాధ్యం కాగలదని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, జిల్లా అధికారులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ఎక్కిన గ్రానైట్ లారీ

### – తప్పిన పెనుప్రమాదం



**సీతంపేట సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ :** శనివారం తెల తెల్లవారే సమయంలో ఐటీడిఏ మెయిన్ గేట్‌కు ఎదురుగా వొడిశా నుండి వస్తున్న గ్రానైట్ లారీ అదుపుతప్పి డివై డర్ ఎక్కి మధ్యలో ఉండి పోయింది. ఐయితే లారీ పై రెండు గ్రానైట్ రాళ్ల పెద్దవి ఉన్నాయ్. ఆ సమయంలో మెయిన్ రోడ్డులో ఎవరూ లేక పోవడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు. సంఘ టనా స్థలానికి స్థానిక ఎస్ఐ అమ్మన్న రావు తమ సిబ్బంది తో వెళ్లి పరిశీలించారు. లారీని బయటకు తేవాలంటే పెద్ద క్రెన్ తెప్పించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## శంబర పోలమాంబ ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు

### – 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వేడుకలు – ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాసరావు





**మక్కువ, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్రల ఆరాధ్య దైవం, గిరిజన ఆరాధ్య దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్టు అలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం అనగా 22వ తేది సోమవారం నుండి అక్టోబరు రెండవ తేదీ గురువారం వరకు శరన్నవరాత్రి వేడుకలు శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా జరుతున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి ఏడాది వలే , ఈ ఏడాది కూడా దసరా ఉత్సవములు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా. శ్రీ పోలమాంబ అమ్మవారికి ప్రతిరోజు ఉదయం , సాయంత్రం ప్రత్యేక పూజలు, విశేష హెూమములు నిర్వహించబడునని తెలిపారు. ఈ మేరకు ఈనెల 22వ తేదీ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం నాడు శ్రీ పాలమాంబ అమ్మవారు బాల త్రిపుర సుందరి అమ్మవారి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆయన తెలిపారు. అదే రోజు ఉదయం తొమ్మిది గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, పంచగవ్య, కలసస్థాపన, దీప స్థాపన , దీక్ష ధారణ , దీక్ష సంకల్పం ,ఋత్విక్ వరుణ, అగ్ని ప్రతిష్టాపన, వేద ఆశీర్వచనం కార్యక్రమములతో వేడుకలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలు విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కప్పగంతుల శ్రీనివాస శర్మచే నిర్వహించినట్టు వివరించారు.కావున భక్తులందరూ శరన్నవరాత్రి మహెూత్సవంలలో ప్రతిరోజు పాల్గొని శ్రీ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తరించాలని కార్య నిర్వహణ అధికారి, బి.శ్రీనివాసరావు కోరుతున్నారు.

## అలసి సొలసి సేద దీరిన జిల్లా కలెక్టర్





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** బాగా అలసిపోయి కాసేపు రోడ్డు పక్కన ఉన్న ఒక పెద్ద బండరాయి పైన సేదదీరిన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఆయన గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా చాపరాయి జంగిడి భద్ర కొండపైన ఉన్న గ్రామానికి రోడ్లను పరిశీలించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తో పాటు ఆకస్మికంగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సుమారు ఐదు కిలోమీటర్ల మేరకు కాలి నడకన నడిచే కొండ ప్రాంతానికి వెళ్లారు. బాగా అలసిపోయిన మేరకు రోడ్డు పక్కన ఉన్న పెద్ద బండరాయి పైన తాడికొండ సర్పంచ్ జగ్గారావుతో ముచ్చటిస్తూ కాసేపు సేద తీరుతూ కనిపించారు. ఆయనతోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. జిల్లా కలెక్టరే ఇలా కొండ ప్రాంతాలకు అప్పుడప్పుడు వస్తుంటే గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందేందుకు దోహద పడతాయని పలువురు గిరిజనులు అనుకుంటున్నారు.

## వసతిగృహాల విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – వైద్యురాలు ఉషారాణి



**సీతానగరం, సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** వసతిగృహాల లో చదువుతున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు ఉషారాణి తెలిపారు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జోగింపేట వున్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్,కెజిబివి చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య తనికెళ్లి నిర్వహించారు. విద్యార్థుల సిక్ రిజిష్టర్స్,ఆరోగ్య తనిఖీ వివరాల రికార్డులు పరిశీలించి ఏ విధమైన ఆరోగ్య సమస్యలు నమోదు అవుతున్నాయి, వారికివ్వ బడిన చికిత్సా వివరాలు తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యల వివరాలు,పరీక్షల నివేదికలు సిక్ రిజిష్టర్‌లో స్పష్టంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. జ్వరాలు గుర్తించిన విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు వెంటనే జరిపి,తగు మందులు ఇవ్వాలన్నారు. క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది హాస్టల్స్ ను తరుచుగా సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేయాలని వైద్య సిబ్బంది, హాస్టల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించి అవసరం మేరకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల ప్రిన్సిపల్. సిహెచ్ఓ మురళి, హాస్టల్ హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్త ఉన్నారు.

## ప్రకృతి,పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### – మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు – స్వచ్ఛత కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి



**గరుగుబిల్లి, సెప్టెంబర్20, మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన జీవన విధా నానికి పర్యావరణాన్ని పరిరక్షించు కోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధి కారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని రావివలస పి. హెచ్.సీ లో నిర్వహిం చిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో శనివారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఆరోగ్య సమస్యలతో వస్తున్న రోగులకు ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదం కలిగించేలా ఉండాలని, ప్రాంగణంలో మొక్కలు, ప్రకృతి, పచ్చదనంతో ఉండేలా చూసుకోవాలని తద్వారా ప్రాణ వాయువు సమృద్ధిగా లభిస్తుందని, వాతావరణ వేడిని తగ్గిస్తాయన్నారు.

అనంతరం పిహెచ్‌సిలో ఆరోగ్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలించి అక్కడ రోగులతో మాట్లాడి వారి అనారోగ్య సమస్యలు తెలుసుకున్నారు. స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు మాటా డుతూ ప్రతీ నెలా మూడవ శనివారం అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించి వివరాలు సాసా పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం అందరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎపిడిమియాలజిస్ట్ డా.సూర్యకౌశిక్, వైద్యా ధికారి డా కె.కీర్తి, ఈఓ ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "స్వస్థ్ నారీ-స్వశక్తి పరివార్ అభియాన్" ఘనంగా నిర్వహణ



**బాడంగి, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ గ్రామంలో బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ ఆధ్వర్యంలో, గూడెపు వలస గ్రామంలో రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో శనివారం "స్వస్థ్ నారీ–స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. స్టాళ్లలో ప్రదర్శించిన పోషకాహార పదార్థాల వినియోగం ద్వారా అనీమియా వంటి సమస్యలు నివారించవచ్చని వివరించారు. అలాగే శిశువులకు, చిన్న పిల్లలకు అందించవలసిన సరైన ఆహారపు విధానాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు విహెచ్ఎల్ ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



**భోగాపురం, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** మండలంలోని మహారాజు పేట గ్రామంలో సర్వేనెంబర్ 47 లో ఉన్న చెరువు కబ్జాకి గురవుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు పడే సమయంలో చెరువు పూర్తిగా కపివేయడంతో నీరంతా రోడ్లపైకి వచ్చి గుంతల్లో చేరి మురుగు వ్యాప్తి చెందుతుందన్నారు. దీని ద్వారా రాకపోకలు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ పరిస్థితి పై గతంలో అధికారులు తెలియజేసిన ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నీరు వలన దోమలు వ్యాప్తి చెంది స్థానికులు రోగాల బారిన పడుతున్నారని తక్షణమే కబ్జాకు గురవుతున్న చెరువును కాపాడాలని తాసిల్దార్ రావణమ్మను కోరారు. ఈ కార్యక్రమంలో గురునాథ్, బి.రామకృష్ణ, చందక షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామానికి చెందిన రైతులు టీ.శంకర్రావు, టీ.గౌరమ్మల పొలంలో శనివారం సామూహికంగా 100 లీటర్ల జిల్లెడు ద్రావణం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్టు వై.సత్యనారాయణ మరియు ఐసిఆర్పిలు రైతులుతో కలిసి తయారు చేయడం జరిగింది. ద్రావణం తయారీ విధానం పై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ మాట్లాడుతూ 10 కిలోల జిల్లెడు ఆకులు, 5 లీటర్ల మూత్రం కలిపి 100 లీటర్ల నీటిలో మూడు రోజులు నానబెట్టాలని, ప్రతి రోజు నవ్య దిశలో బాగా కలపాలని తెలిపారు. ఈ విధంగా శుద్ధమైన జిల్లెడు ద్రావణం సిద్ధమవుతుందని అన్నారు. దీనిని100 లీటర్ల నీటిలో 10 లీటర్ల జిల్లెడు ద్రావణం కలిపి పిచికారి చేయాలని సూచించారు. దీనివలనవరి పంటలో వచ్చే పటాస్ లోపాన్ని నివారిస్తుందిపంటకు అవసరమైన సూక్ష్మ పోషకాలు అందిస్తుంది రసం పీర్చే పురుగులను సమర్థంగా నివారిస్తుంది అని రైతులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఐసిఆర్పీలు టీ.రామలక్ష్మి, టీ.ధనలక్ష్మి రైతులకు శిక్షణ ఇవ్వగా, పలువురు రైతులు హాజరై ద్రావణం తయారీని ప్రత్యక్షంగా గమనించారు.

# పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వండి

### బోధనేతర పనులనుండి విముక్తి కలిగించండి : ఫ్యాప్టో నాయకులు జె.సి.రాజు డిమాండ్




**రామభద్రపురం మేజర్ న్యూస్ :** బోధనేతర పనులనుండి విముక్తి కలిగించి ,పాఠాలు చెప్పేందుకు అవకాశం కల్పించాలని ఫ్యాప్టో నాయకులు జె సి రాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో మధ్యాన్నం భోజన సమయంలో మండల ఫ్యాప్టో నాయకులు బొప్పే రవికుమార్, సుధాకర్, సత్యారావు ఆధ్వర్యంలో అక్టోబర్ 7 చలో విజయవాడ రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఉపాధ్యాయులను సంఘటితం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు రెండురోజులు దసరా సెలవలు పెంచమని కొరలేదని ఉపాధ్యాయులు కోరుతుంది 12 వ పి అర్ సి వేయాలని, మధ్యంతర భృతి ఇవ్వాలని,సీపీఎస్ రద్దు, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, బకాయి పడిన 4 కారువుబత్యాలను చెల్లించాలని ఉద్యోగ ,ఉపాధ్యాయ, పింఛను దారులు కోరుతున్నారని వారిని తక్షణమే పరిష్కరించాలన్నారు. డిమాండ్ల సాధనకై వచ్చేనెల 7 వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. బొప్పే రవికుమార్ మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ నిబంధనల సమస్యలపరిష్కారం,72,73,74 జిఓలను అమలు చేయాలన్నారు. 30శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని,అసెస్మెంట్ పుస్తకాలను పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఎం సూర్యా ఘర్ వాడకంతో రెండు లాభాలు : ఏపీ ఈపీడీసీఎల్ జేఈ ఆదినారాయణ



**మెరకముడిదాం, సెప్టెంబరు 19, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం వలన వినియోగ దారులు కు రెండు రకాల ఉపయోగాలు ఉన్నాయని ఏపీ ఈపీడీసీఎల్ జె ఈ ఆదినారాయణ విద్యుత్ వినియోగదారుల ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో గర్భాం సబ్ స్టేషన్ పరిధిలో గల స్థానిక గ్రామీణ వికాస బ్యాంకు వద్ద శుక్రవారం ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ దివాకర్ ఆదేశాలు మేరకు విద్యుత్ సిబ్బంది, జేఈ ఆదినారాయణ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెఈ ఆదినారాయణ మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఉపయోగాలను ప్రజలకు తెలియజేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సౌర పలకలు అమరిక ఖర్చుపై ప్రభుత్వం ఇచ్చే రాయితీతో పాటు తక్కువ వడ్డీ కి బ్యాంకు రుణం ఇస్తుందన్నారు. సూర్య ఘర్ ద్వారా సౌర విద్యుత్తును వినియోగదారుడు వాడుకుంటే దానితో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గృహ వినియోగానికి వాడుకుంటూ మిగులు విద్యుత్తును ఏపీ ఈపీడీసీఎల్ కు అమ్ముకోవచ్చని తద్వారా వినియోగదారుడు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చునని జే ఈ ఆదినారాయణ వినియోగదారులకు వివరించారు. ఈ విధంగా వినియోగదారులు నుండి మిగులు విద్యుత్తు ద్వారా, విద్యుత్ శాఖకు వెళ్లిన డబ్బులు ను బ్యాంకు సంబంధిత వినియోగ దారులు బ్యాంకు ఋణంకు జమ చేయడం జరుగుతుందని జెఈ ఆదినారాయణ వినియోగ దారులకు వివరించారు. దీంతో బ్యాంకు ఋణం తగ్గుదల అవుతోందని అన్నారు. విద్యుత్ బిల్లులు ఖర్చు తగ్గుదల, మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా సొమ్ము రాబడి, ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాల మంజూరు, పర్యావరణ పరిరక్షణ, వంటి ఉపయోగాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం ఇచ్చే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుడిసియం. రామునాయుడు లైన్మెన్ వెంకట్నాయుడు ఎ.సూర్యనారాయణ జెఎల్ఎమ్ఎస్. చిన్నం నాయుడు, సెక్షన్ అసిస్టెంట్ వి.దాలినాయుడు విద్యుత్ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ కళాశాల అధ్యాపకునికి జాతీయ పురస్కారం



**భోగాపురం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను ఒక ఉన్నత స్థానంలో తయారు చేయడానికి అధ్యాపకుల పాత్ర ఎంతైనా అవసరం. అలాంటి వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానంతో గౌరవిస్తాయి. భోగాపురం మండలం మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. రవిబాబుకు బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్, ఎక్స్ లెన్స్ ఇన్ టీచింగ్ అవార్డులను 2025- నేషనల్ టీచర్స్ డే సందర్భంగా సత్కరించారు. అధ్యాపక వృత్తికి గౌరవం తీసుకొచ్చిన రవిబాబును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.అర్జునరావు, డీన్ డాక్టర్ బెహరా శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ చల్లా త్రినాధరావు తదితర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## రోడ్డు మార్జిన్ ఆశీలు కాంట్రాక్టర్పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**– పాలకవర్గ సభ్యులు రేగాన, మారోజు ఫిర్యాదు**



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** విజయనగరం నగరపాలక సంస్థ రోడ్డు మార్జిన్ ఆశీలు అధిక మొత్తంలో వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ గేదెల చంద్రశేఖర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ పాలకవర్గం సాధారణ సమావేశంలో పాలకవర్గ సభ్యులు కార్పొరేటర్లు రేగాన రూపాదేవి, మారోజు శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. శనివారం జరిగిన సాధారణ సమావేశంలో జీరో అవర్లో విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఆశీలు వసూళ్లలో జిల్లా గెజిట్ నెంబర్ 2, జనవరి 7 జనవరి 2025కు విరుద్ధంగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని వారు చెప్పారు. కేటగిరీ ఏ, బి, సి సంబంధించి నగరపాలక సంస్థ విధించిన వస్తువుల కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్న తరుణంలో రోడ్డు మార్జిన్ ఆశీలు కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా భీమవరం గ్రామంలో మొక్కల పంపిణీ"



**బాడంగి, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ గౌరవ పథక సంచాలకులు శ్రీమతి శారదా దేవి శనివారం బాడంగి మండల పరిధిలోని భీమవరం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన డీడబ్ల్యూఎంఏ నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, ఎం.జి.ఎన్. ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రం వద్ద మునగ మొక్కను నాటి, ప్రతి ఒక్కరూ మునగ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆమె సూచించారు. అలాగే, స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు మొక్కలను పంపిణీ చేసి, గ్రామం పచ్చదనంతో మెరవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏపీవో సాయిరాం, సర్పంచ్ ప్రతినిధి చప్ప తిరుపతి నాయుడు మాస్టారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వి.చిన్నయ్య పేట సచివాలయంలో విజయవంతంగా యూరియా పంపిణీ

## – ఎలాంటి గొడవలు లేకుండా పంపిణీకి చర్యలు తీసుకున్న ఏవో శ్రీనివాసరావు



**తెర్లాం, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని వి చిన్నయ్య పేట సచివాలయ పరిధిలో యూరియా పంపిణీ విజయవంతంగా నిర్వహించారు. శనివారం మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలు లేకుండా ఒక్కొక్క బస్తా వంతున పంపిణీ సక్రమంగా నిర్వహించారు. మొత్తం 12 టన్నులు యూరియాను పాములవలస చుక్క వలస ఎంబివలస వి.చిన్నయ్యపేట రైతులకు వన్‌బి ఆధారప్రాప్తికి వేలు ముద్రలు వేయించి పంపిణీకి చర్యలు తీసుకోవడం రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గతంలో తీసుకున్న రైతులకు ముందు ప్రయారిటీ లేకుండా ఎవరికైతే గతంలో యూరియా తీసుకోలేదు అలాంటి రైతులకు ముందు ప్రియార్టి ఇచ్చి పంపిణీ చేయడం పట్ల రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు .అదేవిధంగా తెర్లాంలో ఆరు టన్నులు యూరియా చీకటిపేటలో ఆరు టన్నులు యూరియా పంపిణీకి ఏర్పాటు చేసి విజయవంతంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది ముమ్మర కసరత్తు ప్రారంభించి పంపిణీ విజయవంతం జరిగాలా తోడ్పాటు అయ్యారు. ఈ సందర్భంగా తెర్లాం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.కృష్ణ మూర్తి నాయుడు గ్రామ సచివాలయ వీఆర్వోలుయాగోటి అప్పారావు సువ్వాడ నరసింహా నాయుడు వ్యవసాయ సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొనగా ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# స్వర్ణంధ్ర, స్వచ్ఛంద్రలో భాగస్వామ్యలవుతాం



**చీపురుపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** ప్రతీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం లో భాగస్వామ్యలవుతామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రమాణం చేశారు. పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం స్వర్ణంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. డిఎల్‌డిఓ హేమసుందరరావు, ఎంపీడీఓ ఇప్పలవలస సురేష్, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉపసర్పంచ్ శ్రీదేవి, ఆలయ కమిటి చైర్మన్ గవిడి నాగరాజు, టీడీపీ, జనసేన నాయకులు రౌతు కాము నాయుడు, వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కార్యక్రమంపై అవగాహన కల్పించి, ప్రమాణం చేయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ విజయనగరం బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులతో మొక్కలు నాటించడం, చెత్తను తొలగించడంతో పాటు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాముల వుతామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమలో వైస్ ప్రిన్సిపల్ రమేష్ కుమార్, విజయేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలోని రామలింగాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో హెచ్ ఎం గొర్లె పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణంధ్ర, స్వచ్ఛంధ్రలో విద్యార్థులకు అవగాహన కల్పించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామాయణ ప్రాంగణంలో శంఖారావం



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీ రామాయణ శంఖారావం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జాతీయస్థాయి లీగల్ కాంక్లేవ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాన్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన జస్టిస్ టి మాధవి దేవి, జస్టిస్ సూరేపల్లి నందా, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్ తదితరులు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.

ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత జడ్జి డాక్టర్ జి యతిరాజులు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులకు చెందిన న్యాయవాది సి.వి.ఎల్ నరసింహారావు, తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఎం వెంకటేశ్వరి, సుప్రీం కోర్టు న్యాయవాది నిహారిక రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత జడ్జి యు. దుర్గాప్రసాదరావు, తెలంగాణ హైకోర్టు న్యాయవాది శ్రీధర్, సైబర్ లా స్పెషలిస్ట్ డాక్టర్ సాయి సుశాంత్ సముద్రాల, తెలంగాణ హైకోర్టు న్యాయవాది టీఎస్ శుభ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ముందుగా వేద పాఠశాల విద్యార్థులు వేద పఠనం చేశారు. రామాయణంలోని నైతిక విలువలు, న్యాయం, సమానత్వం, మానవ గౌరవం రాజ్యాంగ నైతికత వంటి భారత రాజ్యాంగ మూల సూత్రాలతో ఎలా కలుస్తాయో ఈ సదస్సులో చర్చించారు.

రామాయణ నైతిక బోధనలు, రాజ్యాంగ సూత్రాల మధ్య సమాంతరాలను పరిశీలించటం, రామాయణ దృక్పథం, రామాయణం కథనాలు న్యాయవిద్య, ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, శాసన నైతికతలను ఎలా సమృద్ధి పరుస్తాయో చర్చించారు .ఈ సమావేశంలో ఎన్ సి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారాయణం నాగేశ్వరరావు,ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్,వాల్మీకి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ హెచ్ లజపతిరాయ్, కోఆర్డినేటర్ నారాయణం గౌరీ నిత్య ,తవాస్మి అకాడమీ శ్రీరామ చక్రధర్, డైరెక్టర్లు శారదా దీప్తి , జాహ్నవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊటపల్లిలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**మెరకముడిదాం, సెప్టెంబరు20 మేజర్ న్యూస్ :** మండలంలో గల ఊటపల్లిలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంను ఊటపల్లిలో శనివారం మండల అన్ని శాఖలు అధికారులు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ఇంచార్జి ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్ ఎమ్మార్వో ఎ.సులోచన రాణి పాల్గొన్నారు. స్థానిక వాతావరణ చర్యలు మరియు పచ్చదనం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇంచార్జి ఎపిడిఓ, ఎమ్మార్వో లు మాట్లాడుతూ పరిశుభ్రత, పర్యావరణ స్థిరత్వం మరియు పౌరుల భాగస్వామ్యం యొక్క విలువలను ప్రోత్సహించడానికి ప్రతి నెల మూడవ శనివారం మండలంలోని అన్ని పంచాయతీలలో "స్వచ్ఛాంధ్ర దినోత్సవం" నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మానవాళి మనుగడుకు అవసరమైన ఆక్సిజన్ సమాకూర్చుకోవడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రభుత్వ సంస్థలు, రోడ్ మీడియన్లు, పార్కులు మరియు బహిరంగ ప్రదేశాలలో మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గృహాలులోనూ మరియు గ్రామీణ తోటపని మరియు వంటగది లేదా టెర్రస్ తోటలను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం రైతులకు మిశ్రమ అంతర పంటల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సులోచనారాణి, మండల పంచాయతీ విస్తరణాధికారి చందక శ్రీరాములు నాయుడు, మండల విద్యాశాఖధికారి చంద్రశేఖర్, మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం జెఈ నరేంద్ర కుమార్, హౌసింగ్ ఏఈ మురళి, సచివాలయ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కుటుంబం పురుషుల భాగస్వామ్యం అవసరం



**భోగాపురం, సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** ఇంట్లో కుటుంబమంతా ఆరోగ్యకరంగా ఉండాలంటే పురుషుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని డాక్టర్ లక్ష్మణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవాణి, రాజేశ్వరి సూచించారు. శనివారం భోగాపురం మండలం రాజాపులోవ అంగన్వాడి కేంద్రం వద్ద నిర్వహించిన 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో పోషకాహార విలువలు ఉన్న పదార్థాలను ప్రతి ఒక్కరూ తినాలని, భార్య, పిల్లలు, కుటుంబమంతా ఆరోగ్యంగా ఉండడానికి కారణమయ్యే పురుషులను భాగస్వామ్యం చేయాలని కోరారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖలో ఉచితంగా కొన్ని వైద్య పరీక్షలు చేస్తున్నామని వాటిని ప్రజలంతా ఉపయోగించుకోవాలని కిముడు రాణి సిహెచ్‌ఓ జె.కుమారి తెలియజేశారు. సర్పంచ్ కిలారి వెంకటరమణ, అంగన్వాడీ టీచర్స్ కె. ఆదిలక్ష్మి, ఎ.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు : ఐసిడిఎస్ పర్యవేక్షకరాలు తాడ్డి శ్రీదేవి



మెరకముడిదాం సెప్టెంబరు 20 మేజర్ న్యూస్ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ పర్యవేక్షకరాలు తాడ్డి. శ్రీదేవి గర్భిణీలకు, తల్లులకు సూచించారు. శనివారం మండలంలో గల కొర్లాం సచివాలయం ఆవరణలో స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో కూడుకున్న ఆహార పదార్థాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్లో రాగులు నువ్వులు ఆకుకూరలు తదితర పోషకాలు గల పదార్థాలను ఎగ్జిబిషన్ గా పెట్టారు. ఈ పదార్థాల్లో ఉన్న పోషకాలను తల్లులుకు, గర్భిణీలకు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగాపురం మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక




**భోగాపురం, సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** ఆ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య అధ్యాపకుల శ్రమ వృధా కావడం లేదు. జిల్లా రాష్ట్రస్థాయిలో ఎలాంటి పోటీలు జరిగిన ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు ముందంజలో ఉండడం విశేషం. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిన వారధి కాంపిటీషన్స్‌లో భోగాపురం ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు జి.వర్షిత, ఎం.సారా అర్చన వ్యాసరచన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వచ్చే నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరిద్దరూ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పార్వతి తెలిపారు. డిబేట్ కాంపిటీషన్స్ లో ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎ.వినీల, జి.మనీషా జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి గైడ్ గా వ్యవహరించిన టీజీటీ ఇంగ్లీష్ వై.కృపానందం, పిజిటి జుయాలజీ కె.శామ్యూల్ అనిల్ కుమార్ ను ప్రిన్సిపల్ పార్వతి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ప్రతినిధి పోలవరపు ప్రకాష్ అభినందించారు.

## సతివాడలో ఇరువర్గాలపై 72 మందిపై బైండోవర్



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలోని సతివాడ గ్రామానికి చెందిన 72 మందిపై బైండోవర్ కేసులు పోలీసులు నమోదు చేశారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో స్థానిక ఎస్సీ, బీసీ వర్గాల మధ్య వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఒక్కో వర్గానికి చెందిన 36 మంది చొప్పున మొత్తం 72 మందిపై పోలీసులు ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 72 మందిపై బైండోవర్ నమోదయింది. ఎస్ఐ గణేష్ సమక్షంలో బైండోవర్ నమోదైన ఇరువర్గాలు శనివారం తహసీల్దార్ శ్రీకాంత్ ఎదుట హాజరయ్యారు.

## చేయి చేయి కలిసే పుడమి తల్లి మురిసే



**భోగాపురం: సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** మనిషి జీవితకాలం పెరగాలంటే పర్యావరణం పదిలంగా ఉండాలని, అప్పుడే మానవ మనుగడ సాధ్యపడుతుందని మాజీ ఉప సర్పంచ్ కొమ్మూరు సుభోషణరావు అన్నారు. శనివారం భోగాపురం మేజర్ పంచాయతీలో అనుకూలమైన వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధాన నాయకులైన ఆళ్ల ఉదయబాబు, రౌతు వాసు, బొల్లు త్రినాథ్, పల్ల రాంబాబు, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా

## కలిసిన నెల్లిమర్ల ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కొత్త జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గ అభివృద్ధి పై విస్తృతంగా చర్చించారు. నెల్లిమర్ల ప్రజల అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్య రంగాల పురోగతి వంటి అంశాలను ప్రస్తావిస్తూ, పూర్తి సహకారం అందాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా ముందుకు సాగేందుకు పరిపాలన యంత్రాంగం చురుకుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, జనసేన నాయకులు మట్ట అయ్యప్ప రెడ్డి, బొల్లు త్రినాథ్, పల్లంట్ల జగదీష్, పల్ల రాంబాబు, పడాల శ్రీనివాసరావు, తదితర నియోజకవర్గ నాయకులంతా పాల్గొన్నారు.

# అమ్మవారి పండగ ఆహ్లాదకరంగా జరగాలి

**- రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్**





**విజయనగరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మ వారి పండగ సందర్భంగా విజయనగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అమ్మవారి పండగ ప్రతి ఒక్కరి మదిలో మధుర స్మృతి గా నిలిచిపోవాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమ్మవారి పండగ, ఉత్సవ ఏర్పాట్ల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పండగ కోసం నగరమంతా సుందరీకరణ చేయాలని, రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, అతిధుల పట్ల ప్రొటోకాల్ సక్రమంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఏడాది గత ఏడాది కన్నా అధికంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని, రెగ్యులర్ ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా అన్ని రూట్లలో బస్సు లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విజయనగరం ఉత్సవాల పై మాట్లాడుతూ గత ఏడాది ఏఏ కార్యక్రమాలు నిర్వహించామో అంతకన్నా గొప్పగా ఈ ఏడాది నిర్వహించాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా పిల్లల్ని ప్రోత్సహించాలని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు అదితి గజపతిరాజు మాట్లాడుతూ పండగ ను, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సాధారణ భక్తులకు ఉచిత దర్శనాలను కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ వి.ఐ.పిలను గర్భ గుడిలో ఒక్క నిమిషం కన్నా ఎక్కువ కాలం ఉండకుండా త్వరగా పంపడం వలన సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడవచ్చునన్నారు. ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, చెత్తను వెంట వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. గుంతలు పూడ్చడం, పచ్చదనం, విద్యుత్ కాంతులు, సుందరీకరణ, టాయిలెట్లు ఏర్పాటు తదితర పనులన్నీ ముందే జరగాలన్నారు. సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, అదనపు ఎస్.పి సౌమ్య లత, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, అసిస్టెంట్ కమీషనర్ శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇనాం భూములకు హక్కుల పోరాటంలో సహకరించాలి



**చీపురుపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** ఇనాం భూముల హక్కుల కోసం చేసే పోరాటంలో రైతులకు వైసీపీ నాయకులు అండగా నిలవాలని రైతులు కోరుతూ శనివారం వైసీపీ నాయకులకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వైసీపీ పి ఏ సీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ని కలసి జి అగ్రహారం ఇనాం భూముల సమస్యలపై సహకరించాలని రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే జెడ్పీటీసి వలిరెడ్డి శిరీష, వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడులకు రైతులు వినతిపత్రం అందజేశారు.

జి.అగ్రహారం గ్రామములో 1190 ఎకరాల విస్తీర్ణంలో 375 మంది రైతులు భూమిని నమ్ముకొని ఎన్నో ఏళ్ల తరబడి సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇనాం భూమిలో 1/3 శాతం భూమిని ఐనాం దారుడుకి కేటాయించడంతో రైతులకు ఎటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు, 1బి, రైతు సంక్షేమ పథకాలు రావడం లేదన్నారు. ఇంతవరకు భూమి కొరకు ఎన్నడు కనిపించని ఐనాం దారుడు కి కేటాయించడం అన్యాయం, భూమినే నమ్ముకున్న తమకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడంలో వైసీపీ మద్దతు ఇవ్వాలని, తమ పోరాటానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని రైతులు అందరూ కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జి అగ్రహరం రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయనగరం లో దంపతులు ఆత్మహత్య.. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులే కారణం



**విజయనగరం, మేజర్ న్యూస్ :** దంపతులు ఇద్దరూ అన్యోన్యంగా ఉండేవారు .తమ జీవిత భాగస్వామ్యంలో పొరపచ్చాలు లేవు. 40 ఏళ్ల అన్యోన్య సంసార జీవితం సాఫీగా సాగింది. దేవుడు చల్లగా చూస్తే మరికొన్నాళ్లు సంతోషంగా బ్రతికేద్దాం అనుకున్నారు. కానీ ఆ దంపతులను చూసి విధి కన్ను కుట్టినట్లుంది. ఇద్దరూ దీర్ఘ కాలిక వ్యాధులకు గురయ్యారు. సాఫీ జీతంలో రోగాల బాధ తట్టుకోలేక దంపతులు ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్న ఈ విధాకర విషాద సంఘటన విజయనగరం పట్టణం లోని వీటి అగ్రహారం వై జంక్షన్ సమీపంలో జరిగింది. ఇందుకు సంబంధించిన స్థానికులు పోలీసులు అందించిన సమచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... విజయనగరం పట్నం వీటి అగ్రహారం వై జంక్షన్ సమీపంలో కానూరు సత్యనారాయణ(62) సంవత్సరాలు కానూరు పార్వతి (55) నివాసం ఉంటున్నారు .వీరికి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చాయి. ఎంతకీ నయం కాకపోవడంతో ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో భోంచేసి నిద్రపోయే సమయంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం ఉదయం ఎంతకీ లేవకపోవడంతో ఆ ఇంటి పక్క నివాసం ఉంటున్న కుమారుడు రమేష్ విజయనగరం రూరల్ పోలీసులకు సమాచారం అందించారు .రూరల్ ఎస్సై మృతదేహాలను విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు మృతుల కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు విజయనగరం రూరల్ ఎస్సై వి.అశోక్ కుమార్ తెలిపారు.

## పేరపురం సచివాలయంలో 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్



**పూసపాటిరేగ, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం రోజున దేశ మహిళలు ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమం పూసపాటిరేగ మండలం పేరాపురం సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామ మూర్తి , జనసేన నాయకులు కొలిచిన శరత్, బూర సతీష్, కొలిచిన రమేష్, కూటమి నాయకులు, పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. ప్రమీలదేవి, డా.కృష్ణ చైతన్య, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది అరుణ,కనక రత్నం, ఆశలు,సచివాలయం సిబ్బంది ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

## పార్వతీపురం జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి

**పార్వతీపురం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** మొక్కలే మనకు ప్రాణదాతలని జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణ లో జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతాన్ని పెంచడానికి సంజీవనిలా పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ప్రజలు ఇంట్లో, కార్యాలయాల్లో మొక్కలు పెంచుకోవచ్చని, ఇది ఆరోగ్యానికి కూడా మంచిదని సూచించారు. మొక్కల పెంపకంలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి యువత ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, జిల్లా రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

## జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి – వెలుగు ఏపిఎం అప్పలనాయుడు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



గరుగుబిల్లి ,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యులు కావాలని పార్వతిపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి అన్నారు.మండల కేంద్రంలో వెలుగు ఏబీఎన్ పెదిరెడ్ల అప్పలనాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు,బొంగు రామినాయుడు, వడి సాపు లక్ష్మణరావు, తోయక చంద్ర మోహన్, కోటిపల్లి మరియుదాసుల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమమును నిర్వ హించారు. ఈసందర్భంగా కార్యక్ర మం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు ర్యాలీ నిర్వహించడం తోపాటు బస్టాండ్ ఆవరణలో మాన వహారం కార్యక్రమంను నిర్వహిం చారు.అదే విధంగా పర్యావరణం పరిరక్షణలో భాగముగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, సర్పంచ్ ఇందుమతి , ఎంపీడీవో జి పైడితల్లి తదితరులు మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలో పరిస రాలు పరిశు భ్రం చేయడం జరుగు తుందన్నారు.

గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లా డుతూ రక్షిత మంచినీటి పథకాలు, మంచినీటి బోరుబావులు సమీపంలో మురుగు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని కోరారు.ఈకార్యక్ర మంలో మండ ల ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు, వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరు పతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, అంగన్వాడి కార్యకర్తలు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి,మూడడ్ల స్వాతి, వెలుగు సిబ్బంది కొప్పల రమేష్, ఉడమల శాంతికుమారి, వివోఏ లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టివలసలో మొక్కలు నాటే కార్యక్రమం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 20 ,మేజర్ న్యూస్:పర్యావరణం పరిరక్షించేం దుకు గాను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని మండల పరిధిలోని గొట్టివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బోను చంద్రినాయుడు అన్నారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గొట్టివలస గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భముగా గ్రామం లోని పలుచోట్ల పలు రకాల మొక్క లను నాటారు.అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ చంద్రినాయు డు మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమమును విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరా లు పరిశుభ్రతగా ఉంచాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు.గ్రామ రెవెన్యూ అధికారి కె రాఘవరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశ ర్ల భార్గవ్ లు మాట్లాడుతూ మొక్క లు నాటడం



వల్ల పర్యావరణ పరిర క్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతమును పెంచడానికి సంజీవినిలా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** శ్రీ సత్య సాయి బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలకు చెందిన 77 మంది విద్యార్థులకు శనివారం మండల కేంద్రంలో "డ్యూటీ ఈజ్ గాడ్"అనే అంశంపై ఎస్సై రైటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవ సంస్థ, జియమ్మవలస ఆధ్వర్యంలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎస్సే రైటింగ్ ను ప్రధాన ఉపాధ్యాయులు కే ఏ ఎస్ కుమార్, వి.ధనంజయ నాయుడు, ఎన్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ కన్వీనర్ కోలక నాగరాజు, ఆయా పాఠశాలలకు చెందిన స్టాఫ్,భజన సభ్యులు పాల్గొన్నారు.

# రావుపల్లి, తోటపల్లిలో పౌష్టికాహారం ప్రదర్శన

## పౌష్టికాహార ప్రదర్శన పరిశీలించిన సర్పంచ్ బొంతాడ మహేష్
## ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు రౌతు లక్ష్మి,పి బంగారమ్మలు
## పోషణ అభియాన్ కార్యక్రమంలో రక్తహీనతపై అవగాహన



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోటపల్లి,రావు పల్లి గ్రామాల్లో శనివారం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికా హార ప్రదర్శన ఏర్పాటు చేశారు.రావుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) సందర్శించారు.ఈసంద ర్భంగా పోషణ మహాకార్యక్ర మంలో భాగంగా కొమర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పి.బంగారమ్మలు పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు మాట్లాడు తూ పోషణ మహాకార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని అంగ న్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా రక్తహీనతపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు. పోషణ మహా కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన పౌష్టికాహార ప్రదర్శనలో ఆకుకూరలు, కాయగూరలు, గుడ్లు, శనగ ఉండలు తదితర వాటిని ప్రదర్శించడం జరుగుతుందని సూపర్వైజర్ రౌతు లక్ష్మి, బంగారమ్మ లు పేర్కొన్నారు.అదే విధంగా గర్భిణీ లు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం ను విధిగా తీసుకోవాలని కోరా రు.సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమంలో పౌష్టికాహార నిర్వ హణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో అంగన్వాడి వర్కర్లు ఎం సావిత్రి , పి.మంగ, సిహెచ్ అరుణ, జి సంగ మ్మ,కె సుజాత,పి ఆరుద్ర, కె.పుష్ప లత, జి.జ్యోతి తదితరులు పాల్గొ న్నారు.

# మొక్కలే మానవ మనుగడకు మూలం

## ఎంపిడిఓ ఎన్.అర్జునరావు





**మక్కువ , సెప్టెంబర్ 20(మేజర్ న్యూస్) :** మొక్కలే మానవ మనుగడకు మూలం అని మక్కువ మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.అర్జునరావు అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర.. స్వేచ్ఛ ఆంధ్రకార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు మూలం అయిన మొక్కలను ప్రతీ ఒక్కరు విధిగా నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటి, బాపు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.అర్జునరావుతో పాటు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.సూర్యనారాయణ, సిడిపిఓ అనంత లక్ష్మి, ఏపిఓ, ఎస్.ఈశ్వరమ్మ ఏపిఎం, జయ కుమార్, ఐసిడి ఎస్, సూపర్ వైజర్ రాజశ్రీ, ఆర్డబ్ల్యూఎస్, ఏఈ ఎస్ఎల్వి, జోగారావు నాయుడు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సింహాచలం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలని అడిగితే

## నిర్బంధాలు చేయడం సమంజసం కాదు

**– ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగారావు**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 20(మేజర్ న్యూస్) :** జిఒ 3 కి ప్రత్యామ్నాయం కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయమని అడిగితే పోలీసులతో నిర్బంధాలు చేయించడం ఎంతవరకు సబబు అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎ. గంగారావు ప్రశ్నించారు. గిరిజన సంఘాల పిలుపుమేరకు శనివారం చేపట్టిన మంత్రి సంధ్యారాణి ఇంటి ముట్టడికి అనుమతి లేదంటూ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగారావును ఎల్విన్ పేట పోలీసులు డిగ్రీ కళాశాల పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలోనే ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్బంధించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం జిఒ 3కి ప్రత్యామ్నాయం తీసుకువచ్చి గిరిజన నిరోద్యోగులకు న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చి ఇప్పటివరకు ప్రత్యామ్నాయం తీసుకురాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖ, మెగా డిఎస్సి లో గిరిజన అభ్యర్థులు నష్టపోయారని దీనిపై గిరిజన మంత్రి, గిరిజన ఎమ్మెల్యే లు అసెంబ్లీలో ప్రస్థావించాలని డిమాండ్ చేశారు. జిఒ3 ప్రత్యామ్నాయం వచ్చే వరకు పోరాటం ఆగదని అన్నారు.

## దుడ్డుకళ్ళు క్లస్టర్ వెలుగు సిసి లక్ష్మణరావు మృతి





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మండలంలోని దుడ్డుఖల్లు క్లస్టర్ పరిధిలో వెలుగు సిసిగా విధులు నిర్వహిస్తున్న మీనక లక్ష్మణరావు (52) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. మూడు నెలల నుంచి అనారోగ్యానికి గురై వైద్యం పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య సరోజిని, ఇద్దరూ పిల్లలు ఉన్నారు. సిసి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఐకెపి ఎపిఎం సతీష్ లక్ష్మణరావు స్వగ్రామం మంగళాపురం వెళ్లి రూ. 25000 చెక్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన తోటి ఉద్యోగిని కోల్పోయామని సిసిలు పైడా నాగేశ్వరరావు, టి. సుందర రావు, ఎన్.రాజారావు, ఎన్. దాశరధి ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకున్న డిఆర్‌డిఏ పిడి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబాను పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి శని వారం దర్శించుకున్నా రు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మన డబ్బులు- మన లెక్కలు యాప్ పై గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన సమావేశంకు హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి శ్రీషిరిడి సాయి బాబాను దర్శించుకున్నారు. ఈసందర్భంగా శ్రీషిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీను వాసరావు ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదములను అంద జేశారు. ఈకార్యక్రమంలో గరుగుబిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, మండల వెలుగు ఏపి ఎం పెదరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్ర మోహన్, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై పక్కాగా మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాలు

**– మన్యం జిల్లా డి.ఆర్.డి.ఏ పిడి ఎం సుధారాణి వెల్లడి – ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో సమావేశం**

**– మహిళా సంఘాల లావాదేవీలు సరళతరం...పిడి సుధారాణి – సిసిలు తిరుపతిరావు,రామి నాయుడు,చంద్రమోహన్, లక్ష్మణరావు,మరియదాసులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘా లకు సంబంధించిన ఆర్థిక కార్యకలా పాలు ఇకపై పక్కాగా ఉండనున్నా యని...ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం మన డబ్బులు-మన లెక్కలు పేరిట ప్రత్యేక యాప్ ను తీసుకురావడం జరిగిందని పార్వతీ పురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి వెల్లడించారు. మన డబ్బులు-మన లెక్కల యాప్ పై మరింత అవగాహన కల్పించేందుకు వివోఏలతో మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి మాట్లాడారు. మన డబ్బులు-మన లెక్కలు యాప్ తో మహిళా సంఘా ల సభ్యుల లావాదేవీలు సరళత రము కానున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలలో ఆర్థిక లావా దేవీలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమవుతున్నా యని ఇటువంటి వాటిని నివారించేం దుకు ప్రభుత్వం నూతనంగా ఈ యాప్ ను రూపొందించడం జరిగింద న్నారు. ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్ష అని ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనా యుడు, సీసీలు చందాన తిరుపతి రావు,బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి), వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి, మండల కళ్యాణి,యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, ఖేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ,గులిపల్లి అనూరాధ,గంట క్రాంతికుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి, గుంట కల్పన, నెల్లి లీలాకుమారి,ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి, మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల, దోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రావుపల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**– సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం – పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం...ఎంపీడీవో పైడితల్లి**




**గరుగుబిల్లి, సెప్టెంబర్ 20,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామ పంచాయతీలో శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంను నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమం యొక్క ఆవశ్య కతను తెలియజేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేశ్వర రావు (మహేష్) మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి,ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు నగిరెడ్డి సింహాచలంనాయుడు తదిత రులు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్ర మంను చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లా డుతూ పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈ మేరకు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశు భ్రం గా ఉంచుకోవాలని కోరారు. ఎంపీడీ వో జి పైడితల్లి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో సీజ నల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేం దుకుగాను పూర్తి స్థాయిలో పారిశు ద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు. మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువులు,పాలథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవలకు ప్రజలందరు సహాకరించాలి



పాలకొండ, మేజర్ న్యూస్ : శ్రీ కోట దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు సందర్భంగా ప్రజలందరు సహాకరించాలని పాలకొండ డిఎస్పీ ఎం. రాంబాబు కోరారు. శనివారం పాలకొండ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి రాంబాబు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు పాలకొండ శ్రీ శ్రీ శ్రీ కోటదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22 వ తేది నుండి అక్టోబర్ 02 వరకు జరుగుచున్నందున ఎక్కువ సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకొనే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, ఇతర బందోబస్త్ కు సంబందించి వివరాలు తెలిపారు. భారీ వాహనాలు ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటన లు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాయగడ నుండి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్లే భారీ వాహనాలు పార్వతీపురం మీదుగా పాలకొండ కార్గిల్ జంక్షన్ వైపు నుండి రాజాం, చిలకపాలెం మీదుగా మళ్ళించడం అయింది. శ్రీకాకుళం నుండి రాయగడ వైపు వెళ్ళే భారీ వాహనాలు, చిలకపాలెం రాజాం, రామభద్రపురం పార్వతీపురం మీదుగా రాయగడ వైపు మల్లించడం అయినది. శ్రీకాకుళం నుండి కొత్తూరు సీతంపేట వైపు వెళ్ళవలసిన భారీ వాహనాలు పాతపట్నం కొత్తూరు మీదుగా మల్లించడం అయినది. రాయగడ నుండి కొత్తూరు వెళ్ళవలసిన భారీ వాహనాలు కురుపాం ఎల్విన్ పేట, బత్తిలి వైపు మళ్ళించడం అయినది. విజయనగరం నుండి బత్తిలి, కొత్తూరు వెళ్ళవలసిన భారీ వాహనాలు పార్వతీపురం కురుపాం ఎల్విన్ పేట మీదుగా మళ్లించడం అయినది. ఈ మళ్లింపు తేదీ 21-09-2025 సా? 2100 గంటల నుండి 3-10-2025 సాయంత్రం 7:00 గంటల వరకు అమలులో ఉంటుంది వాహనదారులు సహకరించవలసిందిగా కోరారు. ఈయన తో పాటు సిఐ ప్రసాదరావు, ఎస్సై ప్రయెగమూర్తి పాల్గొన్నారు.

# పర్యావరణయపరిశుభ్రత పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ లక్ష్యం

## జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల, పరిసరాలలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణ







**పార్వతీపురం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం ప్రారంభించారు. ప్రతినెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సెప్టెంబర్ 20న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి. మాధవరెడ్డి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ప్రజల్లో శుభ్రత పై అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో అధికార్లు సిబ్బంది పాల్గొని తమ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ ప్రాంగణాలు పరిశుభ్రం చేసారు.జిల్లా పోలీస్ కార్యాలయం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు , అదే విధంగా డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్,డిపిఓ,ఆర్మ్డ్ రిజర్వు ఆఫీసులు మరియు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, వారి స్టేషన్లు/కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా నీటి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, మొక్కలను నాటి వాటిని చక్కగా నిర్వహించారు. చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.

# గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అన్నదానం





**సీతంపేట సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా శనివారం సీతంపేట లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. ఆశాఖ ఈఈపి రామాదేవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. చాలా రోజుల తరువాత అన్నదానం జరగడంతో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. డిఈఈ నాగభూషణ్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్‌తో ఆరోగ్యం : వైద్యాధి కారి డాక్టర్ అజిత్ బాబు



**మెరకముడిదాం సెప్టెంబరు 20 మేజర్ న్యూస్ :** స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ తో ఆడ బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు తెలిపారు. 17.09.2025 నుండి 02.10.2025 వరకు పిహెచ్ సీ పరిధిలో వివిధ గ్రామాల్లో రోజు వారీ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించ బడుతున్నాయని డాక్టర్ అజిత్ బాబు తెలిపారు. "ఆడ బిడ్డల ఆరోగ్యం పదిలం" గా ఉండాలన్నదే ఈ ఆరోగ్య శిబిరాలు ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. ఇందులో భాగంగా అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించ బడునని, రక్త పోటు, మధుమేహం,నోటి కాన్సర్, రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ కాన్సర్, పోషణ అభియాన్ , తల్లీబిడ్డల సేవలు వయో వృద్ధుల ఆరోగ్య పరీక్షలు , కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు , క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు మొదలగు వాటిపై స్క్రీనింగ్ నిర్వహించ బడునని అన్నారు . శనివారం జి . మర్రివలస గ్రామం లో 96 మంది కి వైద్య పరీక్షలు ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలు – 6 మంది, వ్యాధి నిరోధక టీకాలు– 5. గురు , బీపీ –37, డయాబెటిస్ –27. కౌమార బాలికలు –11 మందికి , చిన్న రుగ్మతలు – 17మంది కి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్అట్టాడ. దేవా, చల్లా చినప్పల నాయుడు, చల్లా శ్రీరామ్ , డా . కె..అజిత్ బాబు, ఎమ్మెల్ హెచ్ పి కె. సంధ్య, సూపర్ వైజర్స్ ఏఎన్ఎంలు ,104 సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యూహాత్మకంగా పాలకవర్గ సాధారణ కౌన్సిల్ సమావేశం

## ఫ్లెక్సీల తొలగింపులో వాడీవేడిగా జీరో అవర్





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ పాలకవర్గం సాధారణ సమావేశం వ్యూహాత్మకంగా జరిగింది. ఇటీవల తొలగించిన ఫ్లెక్సీల వివాదంపై జీరో అవర్ లో అధికారులను సభ్యులు నిలదీశారు. ఒకానొక దశలో కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయించిన సభ్యులు నిరసన వ్యక్తం చేసి బహిష్కరణ నిర్ణయాన్ని విరమించారు.

కౌన్సిల్ లో ప్రతిపక్ష సభ్యురాలు కర్రోతు రాధామణి కూడా అధికారుల తీరుపై విమర్శించారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో జీరో అవర్ లో అనేక సమస్యలపై అధికారులను నిలదీశారు. ఫ్లెక్సీల తొలగింపు విషయంలో అధికారుల తీరు ఏమాత్రం బాగోలేదని పాలకవర్గ సభ్యులు దాసరి సత్యవతి, బోనెల ధనలక్ష్మి, తాళ్లపూడి సంతోషి, బాలి పద్మావతి, కో– సభ్యుడు ఆశపు వేణు విమర్శించారు. ఫ్లెక్సీల తొలగింపులో పాలకవర్గాన్ని అవమానించిన అధికారులు సమాధానం చెప్పాలని ఫ్లోర్ లీడర్ ఎస్ వివి రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

దీనిపై కమిషనర్ నల్లనయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి మాట్లాడుతూ ఫ్లెక్సీల విషయంలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాడీవేడిగా విమర్శలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేసిన సమావేశంలో కమిషనర్ నల్లనయ్య ప్రతిరోజూ ఉదయం అయిదున్నర గంటలకే నగరంలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని రాజేష్ చెప్పడంతో సభ్యులంతా హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కె. అప్పలరాజు, ఈఈ పిఎస్ వివి ప్రసాద్,డీఈ శ్రీనివాసరావు, డీఈ నరసింహారెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం చలో చలో పండగ చేద్దాం చెలో చెలో..

## స్వగ్రామాలకు పయన మైన గిరి బాల బాలికలు

**సీతంపేట సెప్టెంబర్ 20మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థ లకు ఈ నెల 22నుండి అక్టోబర్ రెండు (దసరా రోజు )వరకూ సెలవు లు ప్రకటించింది. దీంతో శనివారమే బాలబాలికలు ఇంటింకి పయన మయ్యారు. తల్లిదండ్రులు ఎవరో ఒకరు పాఠశాల కు ప్రధానోపాధ్యాయుల అనుమతితో రికార్డుల్లో పేరెంట్స్ సంత కాలు తీసుకొని పిల్లలు ను పామిస్తున్నారు. ఆశ్రమ పాఠశాల లు, గురుకులాలు, మినీ గురుకులాలు, కస్తూరి భా కేంద్రాలునుండి తమ పిల్లను తీసుకొని వెళ్లారు. టూ వీలర్స్, ఆటో లపై ఎక్కువ మంది వెళ్లగా, మిగతా వారు ఆర్టీసీ బస్సు లను ఆశ్రయించారు. సీతంపేట బాలికల ఆశ్రమ లో హెచ్ ఎం టి. వసంత లక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ లు బాలికల ను ఇంటి కి పంపేందుకు జాగ్రత్త లు పాటించారు, అలాగే హద్దుబాంగిలో హెచ్ ఎం ఉమాదేవి, సీతంపేట బాలుర ఆశ్రమ లో హెచ్ ఎం చెందర్ రావు లు ఆధ్వర్యంలో పిల్లలు ఇంటికి పయనమయ్యారు.

# బెల్ట్ షాపులు, నాటుసారా అమ్మకాలపై ఉక్కుపాదం

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి వెల్లడి

## అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించాలి

## సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం...సి ఐ పద్మావతి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు నిర్వహణ మరియు నాటు సారా విక్రయాల పై ఉక్కుపాదం మోపనున్నామని సీతానగరం ప్రొహి బిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి మాట్లాడుతూ మద్యం షాపుల యజమానులు చట్టంలో గల నియమ నిబంధనలకు అనుగుణం గా మద్యం విక్రయాలను చేయాల్సి ఉందని తెలిపారు.అదే విధంగా మధ్యమును గరిష్ట చిల్లర ధర(ఎంఆర్పి) ధరలకే విక్రయించాల్సి ఉందని ఎంఆర్పి ధరలకంటే అధికంగా విక్రయిస్తే తగు చర్యలు తప్ప వని మద్యం షాపుల యజమానుల కు సూచించారు.నిబంధనలకు విరుద్ధముగా మద్యం విక్రయాలు చేపడితే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణముగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి హెచ్చరించారు. గరుగుబిల్లి మండల పరిధిలో మండల ఎగ్జిక్యూ టివ్ మెజి స్ట్రేట్ వద్ద అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 8 మంది ముద్దా యిలను బైండోవర్ చేయడం జరిగిం దన్నారు.ఒక సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం కేసుల్లో పట్టు బడిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడైనా గొలుసు దుకాణాలు, నాటు సారా అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. గ్రామాల్లో అనధి కారికంగా మద్యము మరియు నాటు సారా విక్రయాలు జరిపితే టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్‌కు (944090 2373) తెలియజేయాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని ఈసందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి తెలిపారు.

# వివిధ రకాల పుస్తకాలను బహుకరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శాఖా గ్రంధాలయంలో శనివారం సాయంత్రం పాలకొండలో ఇంటర్మీడియట్ 87 బ్యాచ్ విద్యార్థులు పలు అంశాలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను బహుకరించారు. వీటిలో రాజ్యాంగం నుంచి చట్టాల వరకు అలాగే పలు రకాల నవలలు ధ్యానాంగాలు, వ్యాసాంగాలు పలువురు దేశ నాయకులు జీవిత చరిత్ర పుస్తకాలు కవితలు రచన వ్యాసాలు కూడిన పుస్తకాలు అందజేశారు.వీటికి సంబంధించి పుస్తకాలను ఇంటర్మీడియట్ 87 బ్యాచ్ పూర్వ విద్యార్థులు లైబ్రేరియన్ బబ్బురు గణేష్ బాబు కు అందజేశారు. వాటితో పాటు పుస్తకాల స్టాండ్ కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండపాక రామ్ గోపాల్, టి. ఉమామహేశ్వరరావు, మల్లికార్జున పట్నాయక్, పైల శశిధర్, బలివాడ శ్రీధర్ తో పాటు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యత

**మండల ప్రత్యేక అధికారి సుజాత**




**రావికమతం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యతని మండల ప్రత్యేక అధికారి టి.సుజాత తెలిపారు మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం ఆమె మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ మొక్కలను సంరక్షించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ఆవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత తోనే వివిధ రకాల వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని ఆమె చెప్పారు. ప్రతి ఇల్లు దుకాణం సంస్థ పరిసరాలు శుభ్రం చేసుకుంటే గ్రామముతో సుందరంగా మారుతుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగం తగ్గించాలని కోరారు. డ్రైనేజీలు నీరు నిలిచిపోకుండా జాగ్రత్తగా పడాలని, త్రాగునీరు కలిసి కాకుండా క్లోరినేషన్ చేయాలని, విధులలో శుభ్రం చేసి సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రయులకు తరలించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహేష్, మండల పరిషత్ పరిపాలనాధికారి సీతారామస్వామి, పంచాయతీ కార్యదర్శి దాలినాయుడు ఉపాధి హామీ పథక ఏపీవో చిన్నారావు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాశీపురంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారిణి, డిడిఓ మంజుల వాణి, ఎంపీడీవో సువర్ణరాజు పర్యవేక్షణలో మండల లెవెల్ అధికారులు పాల్గొని గ్రామంలో సంపద కేంద్రం వద్ద మొక్కలు నాటారు. అదే విధంగా షాపు యజమానులకి ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థలను రోడ్ సైడ్ లో వేసి, పర్యావరణానికి హాని కలిగించినందుకు ఒక్కొక్క షాపుకు రూ.2వేలు నుండి రూ.5వేలు వరకు 8 షాపులకు జరిమానా విధించారు. షాప్ యజమానులు తప్పనిసరిగా శుభ్రత నియమాలు పాటించాలని, లేకుంటే భారీ జరిమానాలు విధిస్తామని మంజులవాణి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి ఆదిరెడ్డి వరలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, వెటర్నరీ డాక్టర్ మంజుషారాణి, హౌసింగ్ ఏఈ తేజ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, అంగన్వాడి సూపర్వైజర్లు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, వైద్య సిబ్బంది, వెలుగు సిసి పైడి బాబు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా సుజాత



**రావికమతం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండల ప్రత్యేక అధికారిగా నర్సీపట్నం డివిజన్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి. సుజాత నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆమె ఇక్కడికి వచ్చారు. మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తానని విలేకరులకు తెలిపారు. ఇంతవరకు మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన వసంతరావు మాతృ సంస్థకు తిరిగి వెళ్లారు.

## దేవరాపల్లిలో భారీ అన్న సమారాధన



**దేవరాపల్లి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. రైవాడ అతిథి గృహం ఆవరణలో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో గతంలో వినాయక చవితి ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఉద్యోగులు, రైవాడ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ఈ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, డి ఈ ఆర్.సత్యం నాయుడు ప్రారంభించి భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

### మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో

## పరిష్కారం కాని భూ సమస్యలు



**రావికమతం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ ( ఎం.ఎల్.సి సి )లో భూ సమస్యలు పరిష్కారం కాలేదు. మండల ప్రత్యేక అధికారి సుజాత, తహసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ మహేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ కి వాడ చీపురుపల్లి గ్రామానికి చెందిన నమ్మి అప్పలరాజు, కొట్నాబెల్లి గ్రామానికి చెందిన గల్లా లక్ష్మణరావు, బాదనపాడు గ్రామానికి చెందిన బద్ది బాబురావులు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ రైతుల సమస్యలకు పరిష్కారం కాకపోవడంతో (ఎం ఎల్ సి సి )ని సంప్రదించారు. తన భూమిని అన్యాయంగా ఆక్రమించారని నమ్మి అప్పారావు ఫిర్యాదు సంబంధించిన ప్రతివాదులు హాజరైనప్పటికీ ఫిర్యాదు వాస్తవం కాదని తమ వద్దన్న ఆధారాలు తీసుకొస్తామని ప్రతివాదులు వాయిదా కోరడంతో అక్టోబర్ 4వ తేదీన ఇరు వర్గాలు హాజరుకావాలని కమిటీ సూచించింది . గల్లా అప్పారావు ఫిర్యాదుకు సంబంధించి ప్రతివాదులు హాజరై ఈ కేసుకు సంబంధించి సాక్షి అందుబాటులో లేనందున వాయిదా ఇమ్మని కోరారు. దీంతో ఈ నెల 27 తేదీ ఈ వర్గాలు హాజరు అవ్వాలని కమిటీ సూచించింది. బద్ది బాబురావు ఫిర్యాదుకు సంబంధించి భూమి విస్తీర్ణంలో వ్యత్యాసం నమోదుకు సంబంధించి మండల సర్వేయర్ నివేదికతో ఈనెల 27న హాజరుకావాలని కమిటీ సూచించింది.

## జిల్లాలో బలవంతపు భూసేకరణ ఆపాలి

**- 24న రైతు, కూలీల ఛలో అసెంబ్లీని జయప్రదం చేయండి**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** అభివృద్ధి పేరుతో 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం పోలీసులు, సైన్యాన్ని ఉపయోగించి రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 24న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న పిలుపు నిచ్చారు. శనివారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని బలవంతంగా రైతు కూలీలను భయ భ్రాంతులకు గురిచేస్తు దేశ సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించినట్లు భూసేకరణ చేసే గ్రామాలలో రైతులను ఇళ్ల నుంచి బయటకు రానియకుండా, బంధువులను ఆ గ్రామాలలోకి రానియకుండా అత్యంత దుర్మార్గంగా కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వారికి మద్దతుగా వెళ్లిన నాయకులను సైతం ముందస్తు అరెస్టులు చేస్తూ రైతు, కూలీల మనో ధైర్యాన్ని దెబ్బతీసి భూములు లాక్కొని బయటకి మాత్రం వారి కోరిక మేరకే భూములు తీసుకుంటున్నామని కూటమి ప్రభుత్వం బుకాయిస్తుందన్నారు . జిల్లాలో అభివృద్ధి అనే ముద్దు పేరుతో రెండు పంటలు పండే సారవంతమైన భూములను గుంజుకొని పర్యావరణానికి హానిచేసే కాలుష్యాన్ని వెద జల్లే కంపెనీలు పెట్టడానికి మిట్టల్, ఆదానిలకు వేల ఎకరాలను కట్ట బెడుతున్నారని అగ్రహ వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో గతంలో పరవాడలో ఫార్మాసిటీ కోసం 3064 ఎకరాలు, అచ్యుతాపురంలో ఎస్ఇజెడ్ కోసం 9,174 ఎకరాలు,రాంబిల్లి, ఎస్.రాయవరంలో ఎన్ఎఓబి కోసం 5,300 ఎకరాలు, మునగపాకలో లాజిస్టిక్ హబ్ కోసం 374 ఎకరాలు, సబ్బవరంలో లామేరి ట్రైన్, పెట్రోలియం యూనివర్సిటీల కోసం 372 ఎకరాలు తీసుకుని కొన్ని పరిశ్రమలు నిర్మించారని పేర్కొన్నారు ఇంకా వేల ఎకరాలు భూములు ఖాళీగా వున్నాయని తెలిపారు ఇక్కడ నిర్మించిన కంపెనీల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్వాసితులకు కేటాయించిన కాలనీల్లో నేటికీ మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ భూములు చాలవన్నట్లు నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్, మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం 4,500 ఎకరాలు, దేవరాపల్లి చింతలపూడి పరివాహక ప్రాంతంలో ఆదాని హైడ్రో పంపుడు స్టోరేజ్ పవర్ ప్లాంట్ కోసం 820 ఎకరాలు, ఎస్ఇజెడ్ల కోసం కె.కోటపాడులో 1200 ఎకరాలు, బుచ్చయ్యపేటలో 1691 ఎకరాల భూములను బలవంతంగా సేకరించడానికి ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. మా భూములు ఇవ్వబోమని, కాలుష్యకరమైన పరిశ్రమలు మా ప్రాంతాల్లో పెట్టొదని రైతులు, మత్స్యకారులు గిరిజనులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రైవేట్ వ్యక్తుల లాభాలే ధ్యేయంగా బలవంతంగా భూ సేకరణ చేయడానికి పూను కుంటుందని,తెలిపారు నక్కపల్లి రాజయ్యపేటలో బల్క్ డ్రంగ్క్ వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారులపై పోలీసులు అక్రమంగా కేసులు బనాయించి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.ా భూములు,కోల్పోయిన ఒక్కరైతు బిడ్డకూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వ లేదని తెలిపారు పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించ కుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ఇస్తున్నారని తెలిపారు ఇంత దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేస్తోందని దుయ్య బట్టారు మా భూములు జోలికి వస్తే ఖబడ్దార్ అని పాల కులకు తెలియ జేయడానికే ఈనెల 24 ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని బలవంతపు భూసేకరణ జరుగుతున్న ప్రాంతాల నుండి రైతులు కూలీలు పల్గోని జయప్రదం చేయాలని వెంకన్న కోరారు.

# వెల్లంకిలో వృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



ఆనందపురం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: వెల్లంకి గ్రామం లో వృక్ష ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సుబ్బి రామి రెడ్డి కల్యాణ మండపం వద్ద శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం వారి సహకారం తో జరిగిన ఈ శిబిరం లో కంటి రోగులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు కాకర సురేష్ కుమార్,శంకర్ ఫౌండేషన్ సత్యవతి ,ఒప్తమోలజిస్ట్ దేవి గారు నర్సింగ్ 110 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 20మందికి కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు . 3 కంటి పొరకి, 1 కంటి నరలకి, 4 కంటి నల్ల గుడ్డు, 1 చిన్న పిల్లలో ఇబ్బందులకి, రెఫర్ చెయ్యడం జరిగింది.రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,సర్జరీ కి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేశాక వారి బస్సు లోనే తిరిగి తీసుకొని వస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో క్యాంప్ కోఆర్డినేటర్ వై. రాజు, స్థానిక ఆర్.ఎం.పి వైద్యులు పి కనకారావు, ఫౌండేషన్ సభ్యులు తాటిచెట్టి జగదీష్, పిల్లి సాయి రెడ్డి, గుబ్బల పూర్ణచంద్ర ,చుక్క నాయుడు శంకర ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద మనసు చాటుకున్న వెంకట విజయ్



పద్మనాభం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ మధుర కురపల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శశికళ భర్త వెంకట విజయ్ తన పెద్ద మనసును చాటుకున్నారు. స్కూల్ బిల్డింగు మరమ్మతులు చేసి అలాగే వదిలేయడంతో చూడటానికి ఓ పాత బిల్డింగ్ లా ఉండటం వల్ల తన మనసు చలించి ఆ బిల్డింగ్ ను అందంగా ముస్తాబు చేయాలని విద్యార్థులను ఆకర్షించేలా తయారు చేయాలని ఆలోచించి సుమారు 25వేల రూపాయలు తన సొంత నిధులతో విలువైన పెయింటింగ్స్ వేయించారు, పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ కూడా ప్రైవేట్ స్కూలుకు దీటుగా ఉండాలి అనే ఉద్దేశంతో పిల్లలందరికీ తన సొంత నిధులతో ఐడెంటి కార్డులు చేయించి వారికి ఇవ్వడం జరిగింది. స్కూల్ టాయిలెట్లకు అందంగా పెయింట్లు వేయించడం జరిగింది. కురపల్లి గ్రామస్తులందరూ వెంకట విజయను అభినందిస్తూ మా పిల్లలు చదువుకునే పాఠశాలకు తన సొంత నిధులతో పెయింటింగ్స్ వేయించినందుకు , పిల్లలకు ఐడెంటి కార్డులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ కృష్ణ జూనియర్ కాలేజీ విద్యార్థులకు జరాజపు సురేష్ మోటివేషన్ కార్యక్రమం



తగరపువలస, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీకృష్ణ జూనియర్ కాలేజ్ లో మానసిక శాస్త్రజ్ఞుడు అయినటువంటి జరజపు సురేష్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి జీవితంలో లక్ష్యాలు ఏ విధంగా సాధించుకోవాలి మరియు ఎటువంటి విషయాల్లో కూడా ఆత్మహత్యలు వంటి చర్యలు పాల్పడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలి అనే విషయాలపై మోటివేషనల్ క్లాస్ తీసుకోవడం జరిగింది. విద్యార్థులందరికీ అనేక విషయాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్

### చిరు వ్యాపారులు

## కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వం..



అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: విశాఖ నగరంలో జీవీఎంసీ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్డు పక్కన ఉన్న బడ్డీలును ,తోపుడు బండ్లు తొలిగించడాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కె.కె రాజు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు సీతమ్మధార ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ వద్ద తొలగిస్తున్న బడ్డీలను స్థానికులతో కలిసి అడ్డుకున్నారు.కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఎటువంటి పోరాటానికైన సిద్ధమని అన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఎన్నడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదు అని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు ,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ,గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ,యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ అంబటి శైలేష్,సీనియర్ నాయకులు తాడి జగన్నాధరెడ్డి,నాగేశ్వరవు,జీలకర్ర నాగేంద్ర,ముర్వల సంతోష్,పి.హరి, కె.సత్యనారాయణ, అప్పలరాజు, నవీన్, సంఘం నాయకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

### పాల్గొన్న గాదు వెంకటప్పుడు



భీమిలి రూరల్, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: సింగన్న బంధ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న భీమునిపట్నం జడ్పిటిసి జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ గాదు వెంకటప్ప డు సింగన్న బంధ గ్రామ సర్పంచ్ గాదు వెంకటనారాయణ మజ్జివలస పిఏసిఎస్ అధ్యక్షులు గుడ్ల ఎల్లయ్య లక్ష్మీపురం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవ పీఠం ధర్మకర్త గాదు తాతి నాయుడు మజ్జిపేట ఎక్స్ సర్పంచ్,మజ్జి వెంకట్రావు సింగన్న బంధ ఎంపీటీసీ సభ్యులు తుపాకుల పైడిరాజు మరియు సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షోత్సవం - ఆరోగ్య శిబిరం



అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: విశాఖ ఉత్తరం నియోజవర్గంలో బీజేపీ యువ నాయకురాలు శ్రీమతి శ్యామల దీపిక నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా, సేవా పక్షోత్సవాల భాగంగా స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ ఎస్ ఎన్ ఎస్ ఏ పి)ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు అనే కార్యక్రమంలో భాగంగా 49వ వార్డు, ఏఎస్ఆర్ నగర్ - బర్మా క్యాంప్ యు పి హెచ్ సి లో ఒక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు ప్రసాద్ జగదీష్, కన్నం నాయుడు, శ్రీను, అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి శ్యామల దీపిక మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచి, పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. డాక్టర్స్, నర్సులు ఎదుర్కొనే ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సమస్యలను డాక్టర్స్‌కి వివరించి అవసరమైతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర



పద్మనాభం,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్: పద్మనాభం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలందరూ కూడా వాళ్ళ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ యొక్క తక్షణ కర్తవ్యం క్రింద మొక్కలు నాటాలని కోరారు. అనంతరం స్థానిక తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలను నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోమంగి మినీ గురుకులం ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

### ముక్తకంఠంతో విద్యార్థులు డిమాండ్

పెదబయలు, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: మండలంలోని గోమంగి పంచాయతీ కేంద్రం మినీ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థినిలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు శనివారం పాఠశాలలో సందర్శించిన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో సందర్శించిన ప్రజాప్రతినిధులతో తమ సమస్యలు చెప్పామని కక్ష కట్టిన పాఠశాల ప్రిన్సిపాల్ తమపై ఆ కారణంగా కర్రతో కొట్టారని 16 మందివిద్యార్థులు ఆరోపించారు ప్రిన్సిపాల్ పై చర్యలతో పాటు బదిలీ చేస్తేనే సెలవుల అనంతరం పాఠశాలకు వస్తామని విద్యార్థులు ముక్తకంఠంతో తెలిపారు విద్యార్థులకు ప్రిన్సిపాల్ కర్రతో కొట్టిన ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి ఏ టీ డబ్ల్యూ ఓ, మండల విద్యాశాఖ అధికారి ఇద్దరూ వేరువేరుగాశనివారం పాఠశాలలో విచారణ చేపట్టారు ఈ నివేదిక ఉన్నతాధికారులకు పంపిస్తామని అధికారులు తెలిపారు.

## పి ఏ సి ఎస్ కోపరేటివ్ బ్యాంక్

# రైతులకు అందుబాటులో ఉండడమే ప్రధాన లక్ష్యం

**సబ్బవరం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం సహకార వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని సుమారు 53 కోట్ల రూపాయలు బినామీ పేర్లతో స్వాహా చేసిందని వాటిని తిరిగి కట్టించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు స్పష్టం చేశారు. శనివారం సబ్బవరం లోగల పిఎసిఎస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన రైతులతో మమేకమై పిఎసిఎస్ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలు అందుకున్నారో అడిగి తెలుసుకున్నారు. అంతేకాక రాబోవు రోజుల్లో రైతులకు పిఎసిఎస్ ద్వారా అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన గండి దేవుడు పాలకవర్గం కోనతాతారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బోండా సత్యారావు, సీనియర్ నాయకులు బర్నికాన సాయినాథరావు, కొట్టాన



అప్పారావు, డైరెక్టర్లు పల్ల తాతారావు ,బొబ్బర కన్నారావు, మరియు కోరాడ శ్రీనివాసరావు, రామనాయుడు ,అక్క బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి, తిమ్మరాజుపేట, ఉచిత వైద్య శిబిరాలు



**మునగపాక, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట, నాగులపల్లి గ్రామాలలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం శనివారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, పాల్గొన్నారు, వైద్య అధికారులు డాక్టర్ ఎన్ విమలగిరి, ఎం నాగలక్ష్మి,సి హెచ్ ఓ ఎన్ దేవకాంత,మహిళా రోగులను,రక్తపోటు,మధుమేహం, నోరు, రొమ్ము, గర్భాశయ, క్యాన్సరు,క్షయ వ్యాధి, కిషోర్ బాలికల బిడ్డల, సేవలు,పరీక్షించి మందులను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సౌజన్య, రాములమ్మ, శోభారాణి,స్వాతి, ఎం ఎల్ హెచ్ పి,ఆశాజ్యోతి, భవాని,సంతోషి, సౌమ్య, ఆస వర్క్ కుమారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**మునగపాక, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామం లో పెద్ద రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు భాగంగా తేదీ 16నుంచి ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు యావన్మంది భక్తులచే భజన కార్యక్రమాలు మహిళచే కుంకుమ పూజ కార్యక్రమాలు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ముగింపు కార్యక్రమాలు భాగంగా చోడపల్లి ధనరాజు హెల్త్ డిపార్ట్మెంట్ విశాఖ పట్నం వారిచే అన్నమాచార్య కుడిన సంకీర్తనలు ధార్మిక ఉపన్యాసం జరిగిందిఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పెతకంశెట్టి రామజోగి నాయుడు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేపట్టిన ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేయించడం అలాగే మా గ్రామంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఇలాంటి కార్యక్రమాల వలన మహిళలు భక్తులు మరి ఎంతగానో పూజా కార్యక్రమం లో భాగమై భక్తి భావాలుతో ఆనందం పొందారు ఉమ్మడి విశాఖ జిల్లా టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ సి హెచ్ సత్యనారాయణ, పర్యవేక్షణలో జరుగుతున్న కార్యక్రమానికి ధర్మచార్యులు శరగడం పరదేశి నాయుడు,బుద్ధ నరసింహమూర్తి,సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు,కోయిలాడ దశావతారం,మల్ల వరహా నరసింగరావు,మల్ల కన్నుము నాయుడు, కొణతాల శివరామకృష్ణ మల్ల అప్పలనాయుడు,కాండ్రేగుల శ్రీను, పెతకంశెట్టి లీలా భాస్కర్ గ్రామ ప్రజలుభక్తులు పాల్గొన్నారు

## హ్యాపీ కిడ్స్‌ప్లే స్కూల్ వారి దసరా సంబరాలు



**అనకాపల్లి/ మునగపాక, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 21 స్థానిక హ్యాపీ కిడ్స ప్లే స్కూల్లో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి చిన్నారులు నవ దుర్గ వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి చూపరులను విశేషంగా ఆకర్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా చేస్తున్న కార్యక్రమాలకు విద్యార్థులు తల్లిదండ్రులు, ఇరుగు పొరుగువారు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత నీటిపారుదల శాఖ ఏఈ మల్ల చిన్నారావు, టీచర్స్ రామలక్ష్మి, నవ్య, ధరణి, సునీత స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల, వేచలం జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విధ్యార్థినీ, విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ ఎం ఎం ఎస్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాన్ని కలిగొట్ల ప్రధానోపాధ్యాయులు పి. సురేష్, వేచలం ప్రధానోపాధ్యాయులు వెంకట రావు , ట్రస్ట్ సభ్యులు రెడ్డి శేషగిరిరావు (మాస్టార్), వెంకటరావు మాస్టార్ ఉపాధ్యాయ సిబ్బంది చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులుకు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు.

# కంకడకత్ర గడ్డలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం విరమించుకోవాలి

### ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా ఆంధ్ర ఒడిశా సరిహద్దు మండలంలోని కండ్రుమ్ పంచాయితీ కంకటకత్ర గడ్డలో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని విరమించుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ డిమాండ్ చేశారు. హైడ్రో ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టిన కంకడకత్ర గడ్డలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా బృందం, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, జిల్లా నాయకులు సురేష్ కుమార్ మండల కార్యదర్శి టీ సూర్యనారాయణ, జకారవలస గ్రామస్థులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి బాలదేవ్ మాట్లాడుతూ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతం కంకడకత్ర గడ్డలో గతంలో విద్యుత్ ప్రాజెక్టు కోసం సర్వేలు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నవయుగ, అదానీ బడా కార్పోరేట్ కంపెనీలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30 కేంద్రాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకుని, జీఓ నెంబర్ 51 జారీ చేసిందని చెప్పారు .కంకడకత్ర గడ్డలో హైడ్రో పవర్ ప్రాజెక్టు డ్యామ్ నిర్మాణం చేపడితే కండ్రుమ్ పంచాయితీ ఒంబీ,దొరగుడ,సెందెరిగూడ, సర్రాయి,జోడిగూడ,జాకారవలస,కొర్రగూడ, నాగసంపెంగి గూడ తోపాటు కురిడి పంచాయితీలో గదబబగలుంగు, బల్యగుడ,పుట్టబంధ,నిమ్మగడ్డ,పెద్దచంప,పుట్టబంధకోలని,పిత్తమరిగూడ,గోం



ాపూర్, ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా పాడవా బ్లాక్ లో చాటువా,తొలుగుడ,దొరగుడ,చాటువాగేటు,కుంబిగుడ,మండిపోదోర్,పింపొల్ గుడ,అమ్ గూడ,బిల్లాపుట్,బంక్ బంజోడా గ్రామాల్లోని 1156 కుటుంబాలు ఉండగా, 5 వేలమంది జనాభా నిరశ్రాయులవుతారన్నారు. దీంతోపాటు 3 వేల ఎకరాల జిరాయితీ భూములు, వేల ఎకరాల అటవీ భూములు, కాఫీ, మిరయాల తోటలు, ఔషధ మొక్కలు వన్యప్రాణులు జలసమాధి అవుతాయని చెప్పారు.తక్షణమే ఈ ఒప్పందాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్‌తో కమ్యూనిటీల అభివృద్ధి

## -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ ద్వారా కమ్యూనిటీల అభివృద్ధికి, వారి ఆర్థిక పరిపుష్టికి జీవీఎంసీ కృషి చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన 3వ జోన్ 19వ వార్డు పరిధిలోని శివశక్తి నగర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ ద్వారా నగరంలో కమ్యూటీల అభివృద్ధికి, వారి ఆర్థిక పరిపుష్టికి కృషి చేయడం జరుగుతుందన్నారు. శివశక్తి నగర్ లోని మత్స్యకారుల సంఘం ప్రతినిధులతో కమిషనర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సంఘం ప్రతినిధులు ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వ్యర్థాలు తరలించేందుకు సరైన రోడ్ల మార్గం లేక వాహనాలు వచ్చేందుకు వీలు లేనందున, వ్యర్థాలు కాలువల ద్వారా బీచ్ లో కలుస్తున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శివశక్తి నగర్ లోనికి క్లాప్ వాహనాలు వచ్చేందుకు వీలుకానందున పుష్ కార్ట్ లు ద్వారా వ్యర్థాలు తరలించే చర్యలు చేపడుతున్నామని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను కమిషనర్ తెలిపారు. బీచ్ లోని వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడం గమనించిన కమిషనర్ ఈ ప్రాంతం లో వ్యర్థాలను తరలించేందుకు వాహనాలు రాలేనందున, వ్యర్థాలను నావ ల ద్వారా సముద్ర మార్గంలో కోస్టల్ బ్యాటరీ వరకు వ్యర్థాలు తీసుకువెళ్ళే వాహనాలకు తరలించే ప్రక్రియ చేపట్టాలని, అందుకు తగిన ఆర్థిక సహకారం జీవీఎంసీ అందిస్తుందని మత్స్యకారుల సంఘం ప్రతినిధి రామారావుకు ఇతర సభ్యులకు కమిషనర్ తెలపగా, సంఘం ప్రతినిధులు అందుకు సమ్మతించారని కమిషనర్ కు తెలిపారు. వ్యర్థాలను బోటు ల ద్వారా తరలించేందుకు కావలసిన ప్రక్రియ చేపట్టాలని ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజుకు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు, కమిషనర్ ఆదేశించారు.

శివశక్తి నగర్ లో ఎంతమంది నివాసితులు ఉన్నారని ఆరా తీస్తూ ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అందుకు తగిన సర్వే నిర్వహించి శివశక్తి నగర్ లో యు జి డి కనెక్షన్లను కల్పించే ప్రక్రియ చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజును ఆదేశించారు. శివశక్తి నగర్ లో పారిశుధ్య నిర్వహించేందుకు అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి నిత్యం ఈ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ ను ఆదేశించారు. శివశక్తి నగర్ ప్రజలకు ఆర్థిక సహకారం అందించేందుకు వర్క్ షాప్ నిర్వహించాలని వీ-పుల్ కోఆర్డినేటర్ ఇస్మాయిల్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, సహాయ వైద్యాధికారి బి.శివప్రసదరావు, ఎస్ ఆర్ యు ప్రతినిధి శ్రీనివాస్ రాజమని, ఏపీడి శ్రీరామ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసేంట్ పాఠశాలలో 16వ జాతీయ క్రీడలు

**అనందపురం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఐ టి బి ఎఫ్ ఇండియన్ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో విశాఖ జిల్లా చౌక్బాల్ అసోసియేషన్ సంయుక్తంగా ఆనందపురం మండలంలోని అసెంట్ పాఠశాలలో 16వ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలు ఈ నెల 26, 27, 28 తేదీల్లోనిర్వహించబడతాయని అసెంట్ కళాశాల ప్రిన్సిపాల్ కొలగాని శంకర్రావు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల నుంచి విద్యార్థులు, విద్యార్థినులు క్రీడలకు హాజరవుతారని తెలిపారు. పాఠశాల క్రీడా మైదానాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసినట్లు ఆటగాళ్లు, రిఫరీలు, నిర్వాహకులు మొత్తంగా 700 మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఆనందపురం మండలంలో మొదటిసారిగా జాతీయ క్రీడలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా 21వ తేదీ నుంచే వివిధ రాష్ట్రాల నుంచి రానున్న క్రీడాకారులకు శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, వారికి వసతి సౌకర్యాలను కూడా అసెంట్ పాఠశాలే కల్పించబోతోందని ప్రిన్సిపాల్ కొలగాని శంకర్రావు , విశాఖ జిల్లా చౌక్ బల్ ఫెడరేషన్ అసోసియేషన్ సెక్రెటరీ గాదిపిల్లి సురేష్, పాఠశాల డైరెక్టర్ పాలవలస బంగారునాయుడు వెల్లడించారు.

# జీవీఎంసీ ఉద్యోగులు నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాలి



**విశాఖపట్నం సెప్టెంబర్ 20:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఉద్యోగులు నిర్ణీత సమయానికే విధులకు హాజరుకావాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆదేశించారు. శనివారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్. ఎస్. వర్మ తో కలిసి అన్ని జోన్ల కార్యాలయాల పర్యవేక్షకులు, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పర్యవేక్షకులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ లో ఉన్నత స్థాయి అధికారుల నుండి చిరు ఉద్యోగుల వరకు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండాలన్నారు. ఉదయం 10:30 గంటలకు తప్పనిసరిగా వారి వారి సీట్లలో కూర్చోవాలని సాయంత్రం 5:30 గంటలకు వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం గం. 1:30 నుండి 2 గంటల మధ్య భోజన విరామ సమయం తీసుకోవాలన్నారు. చాలామంది ఉద్యోగులు 1 గంటకు నుండి 3 గంటల వరకు విధులకు హాజరు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజా సంక్షేమం కొరకు పని చేయాలని, విధులు పట్ల అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. విధుల్లో ఉన్నప్పుడు ఇతర వ్యక్తులతో మాట్లాడటం, తమ సీట్లు వద్ద అనవసరంగా ఎవరిని కూర్చొనీయరాదని తెలిపారు. కోర్టు కేసులు, తపాల్సు, పి. జి. ఆర్. ఎస్ లు, ఈ ఆఫీస్ ఫైల్స్, నోట్, డ్రాఫ్ట్, ప్రియాంబుల్స్, మొదలైనవి ఎప్పటికప్పుడు పూర్తి చేసి పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. ప్రధాన కార్యాలయం నుండి జోన్ల కార్యాలయానికి తపాల్సు చేరేందుకు సమయం పడుతుందని, అందుకు ముందుగా సౌలభ్యం కొరకు వాటిని ఈ మెయిల్స్ ద్వారా జోన్ల కార్యాలయాలకు పంపించాలన్నారు. ఇకపై ప్రతి ఫైలు ఈ-ఆఫీసులో ద్వారా డిజిటల్ సంతకంతో పంపించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తమ సీటులను వదిలి బయటకు వెళ్లవలసి వస్తే మూవ్ మెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా పని వివరాలు నమోదు చేసి బయటికి వెళ్లాలని అదనపు

## రైతులకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ అభిమతం

### గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిపై సమావేశం

### పరిహారం పెంపు విజ్ఞప్తిని సీఎం దృష్టికి తీసుకు వెళ్తాం: గంటా



**విశాఖపట్నం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ కు భూములిచ్చే రైతులకు న్యాయం చేయాలనేది ప్రభుత్వ అభిమతమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అధ్యక్షతన శనివారం సర్క్యూట్ హౌస్ లో భూసేకరణ ప్రగతిపై తర్లువాడ రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కృషి వల్ల అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్ తర్లువాడకు తరలి వస్తోందని, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు అందరూ సహకరించాలన్నారు. భూములు ఇవ్వడంలో రైతులు మొదటి నుంచి సానుకూల ధోరణితో ఉన్నారని చెబుతూ.. కొందరు రైతులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి ప్రయత్నిస్తామని వెల్లడించారు. గ్రామంలో సబ్ రిజిస్ట్రార్ ధర ఎకరానికి రూ.17 లక్షలుగా ఉందని, డి.పట్టా భూములకు ఎకరానికి రెండున్నర రెట్లు పరిహారంగా ఇస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఆ మొత్తాన్ని పెంచాలని రైతులు కోరగా.. సోమవారం నగరానికి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్తామని గంటా హామీ ఇచ్చారు. ఎస్సీలకు ఇచ్చిన డి.పట్టా భూములకు నగదుతో పాటు అక్కడే కొంత భూమి ఇచ్చే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే గూగుల్ డేటా సెంటర్ లో రైతుల కుటుంబాలకు ఉపాధి, ప్రభుత్వమిచ్చే 3 సెంట్ల ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రాధాన్యం, ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణాల మంజూరు వంటి అంశాల్లో ప్రభుత్వ పరంగా బాధ్యత తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆక్రమణదారులకు ఎకరానికి రిజిస్టర్ మార్కెట్ ధరలో సగం మాత్రమే నష్ట పరిహారంగా ప్రకటించారని, ఆ ధరను పెంచాలని కొందరు రైతులు విజ్ఞప్తి చేయగా, చట్టానికి లోబడి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని చెప్పారు. 520 మంది రైతులకు వారి భూముల స్వరూపాన్ని అనుసరించి మేలైన పరిహారం అందేలా చూస్తామని తెలిపారు.

## పోర్ట్ లో ప్రధాని "సముద్ర్ సే సమృద్ధి" కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శనివారం గుజరాత్ రాష్ట్రంలోని భవనగర్‌లో జరిగిన "సముద్ర్ సే సమృద్ధి" కార్యక్రమంలో రూ.33,600 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో గత దశాబ్దంలో సముద్ర రంగంలో రూపాంతరం పై ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ మరియు ప్రధానమంత్రి గారి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. కేంద్ర పోర్టులు మరియు జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛత నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు విశాఖపట్నం పోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో నిర్వహించారు. ప్రధాన మంత్రి గారి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులతో పాటు స్టేక్‌హోల్డర్లు కూడా వీక్షించారు. దేశ సముద్ర రంగ అభివృద్ధి, శ్రేయస్సు దిశగా జాతీయ దృష్టికోణానికి అనుగుణంగా పోర్ట్ కట్టుబాటును ప్రతిబింబించింది.

# మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం..
# గంజాయిని సమూలంగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యం..

- సంకల్పంతో పాటు వారంరోజుల్లో అభ్యుదయం పేరుతో సైకిల్ యాత్ర : డిఐజి గోపీనాథ్ జెట్టి
- విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోవద్దు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
- యువత క్రమశిక్షణ పాటించి మంచి ఉద్యోగాలు సాధించాలి .అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ




నర్సీపట్నం, సెప్టెంబర్ 20, మేజర్న్యూస్: అభివృద్ధి సాధించేందుకు ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలి అని అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ, ఐపీఎస్ (ఉత్తర ప్రదేశ్ )విద్యార్థులకు తెలియజేశారు. శనివారం నర్సీపట్నం స్టార్ హెూమ్ లో ఏర్పాటు చేసిన వెయ్యి మంది కి పైబడి విద్యార్థులతో పోలీస్ అధికారులు చర్చ గోష్టి . సంకల్పం పేరున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఐపీఎస్ అధికారులు మాట్లాడారు. మాదక ద్రవ్యాల ప్రమాదకర ప్రభావాలను యువతకు తెలియజేసి, వారిలో చైతన్యం నింపుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్పం కార్యక్రమం నర్సీపట్నం స్టార్ హెూమ్స్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.సంకల్పంతో పాటు వారంరోజుల్లో అభ్యుదయం పేరుతో సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ, ఐపీఎస్ గారు, విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కిల్లాడ సత్యనారాయణ ఐపిఎస్ నర్సీపట్నం ప్రాంతానికి చెందిన గమనార్హం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల ప్రభావానికి లోనుకాకుండా, తమ భవిష్యత్తును సక్రమంగా నిర్మించుకోవాలని సూచించారు. అభివృద్ధి సాధించేందుకు ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. వృత్తి ప్రణాళిక , క్రమశిక్షణ ,కష్టపడి పనిచేయడం విజయానికి కీలకమని, వేమన పద్యాన్ని ఉదహరిస్తూ విద్యార్థులు సమాజంలో మంచి స్థానాన్ని సంపాదించాలన్నారు.

**డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ మాట్లాడుతూ**

యువతను మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చేయడమే సంకల్పం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలో భాగంగా ఐదు జిల్లాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు విస్తృత చర్యలు చేపడుతున్నారని చెప్పారు.అరెస్టులు చేయడం కంటే యువతలో అవగాహన కల్పించడానికే ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.డ్రగ్స్ మాత్రమే కాదు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో పోలీసుల నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

**సోషల్ మీడియాలో నిర్ధారణ లేకుండా సందేశాలు షేర్ చేయడం నేరమని హెచ్చరించారు.**

డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పేరుతో వచ్చే కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దని, అటువంటి కాల్స్ వచ్చినప్పుడు 1930 నంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించి, డ్రగ్స్ మరియు సైబర్ మోసాలకు దూరంగా ఉండేలా చేయాలని పిలుపునిచ్చారు.



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల కెరీర్, జీవితం నాశనం అవుతుందని వివరించారు. ఒకసారి డ్రగ్స్‌ను వాడితే ఏమీ కాదన్న అపోహలో పడకూడదని, ఆ అలవాటు వెంటనే బానిసత్వానికి దారితీస్తుందని చెప్పారు. అలవాటు బారిన పడినవారు డబ్బుల కోసం చిన్నచిన్న నేరాలకు పాల్పడి, చివరికి నేరస్థులుగా మారుతున్న వాస్తవాన్ని తెలియజేశారు. హత్య నేరానికి 14 ఏళ్ల జైలుశిక్ష విధిస్తే, గంజాయి కేసుల్లో 20 ఏళ్ల వరకు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

అలవాటు బారిన పడిన వారు సంకోచం లేకుండా డీ-అడిక్షన్ సెంటర్లలో చికిత్స పొందాలని సూచించారు. అంటూ విద్యార్థులతో నినాదాలు చేయించారు. నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్.పరమేశ్వరి మాట్లాడుతూ యువత డ్రగ్స్ ప్రభావంతో తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అందరూ కలసి అవగాహన కల్పించి రాష్ట్రాన్ని, దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులను చైతన్యపరిచేలా పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్, వీడియో ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల సందేహాలకు అధికారుల సమాధానాలు చెప్పారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు ప్రతిజ్ఞ చేయించడ జరిగింది. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి టోల్ ఫ్రీ నంబర్ 1972 అందుబాటులో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు గోవిందరావు, రేవతమ్మ, ఎస్ఐలు ధనుంజయ నాయుడు, ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరి విద్యార్థులకు క్రీడ వస్తువులు పంపిణీ.

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:-

స్మార్ట్ లక్కీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో మండలంలోని పూలుగూడా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గిరి విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టును పంపించేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కృప సింధు ఆశ్చర్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూపాటు క్రీడా స్ఫూర్తిని కూడా పెంపొందించుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సుమారు పది పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ పట్నాయక్, జిల్లా సెక్రటరీ అప్పలరాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ బలరం విద్యార్థులు



## క్రీడ సదుపాయాలు కల్పించాలి

### రాష్ట్ర రహదారుల చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 20, మేజర్న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆయన కలిసి నియోజవర్గంలో ఉన్న సమస్యలపై వివరించారు. పట్టణ ప్రజలు అవసరాల కోసం యలమంచి బస్టాండ్ ను మరింత విస్తరణ పెంచాలని కోరారు అంతరాష్ట్రాల బస్సులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు ఎలమంచిలి పట్టణంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అచ్యుతాపురం ఎలమంచిలి ప్రాంతాల్లో ఆధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు అత్యన్నిత క్రమం ప్రణాళికలతో శిక్షణ అందేలా చూడాలని వివరించారు క్రీడాకారులు సౌలభ్యం కోసం ఇండోర్ స్టేడియం తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలతోపాటు పలువురు టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక నిధులతో బుట్ల జాలం పల్లిలో బోరుకు శంకుస్థాపన



**మాడుగుల, సెప్టెంబర్ 20, మేజర్న్యూస్:** మండలం జాలం పల్లి పంచాయతీలో బుట్లజాలంపల్లి లో జిల్లా పరిషత్ 5 వ ఆర్థిక నిధులు తో జడ్పి టిసి కిమిడి రమణమ్మ సహకారాలతో లక్ష రూపాయలు బోర్వెల్ బోర్ ను స్థానిక సర్పంచ్ గనుతూరి దార మల్లేశ్వరి చిన్ని శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పల్లా పెంటయ్య నాయుడు 1 వార్డు మెంబర్ గొర్లి అప్పలనాయుడు మైనార్టీ నాయకులు షేక్ గోవిందు తదితరులు పాల్గొన్నారు స్థానికులు మాట్లాడుతూ ఇటు బుట్టల జాలంపల్లి కు జాలంపల్లి కు రెండు గ్రామాలకు నిత్యం ఈ రూట్లో వెళ్తున్న రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక సర్పంచ్ గనుతూరి దార మల్లేశ్వరి చిన్ని కు జడ్పిటిసి కిమిడి రమణమ్మ కు ఎంతో రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు అన్నారు.

## మూగజీవులకు గాలికుంటు వ్యాధి టీకలు

**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 20, మేజర్న్యూస్:** స్థానిక పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కురిడి పంచాయితీలో మూగజీవులకు గాలికుంటు వ్యాధి పీకలను వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ఈ సీజన్లో పశువులు మేకల తోపాటు ఇతర మూగజీవులకు



ఎటువంటి వ్యాధులు సపకుండా ఉండేందుకుగాను ముందస్తు చర్యాగా ప్రతి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గాలికుంటు వ్యాధి టీ కల నివారణ మందులను వేస్తున్నట్లు ఆమె చెప్పారు. మూగజీవులకు ఎటువంటి వ్యాధులు ప్రవళిన వెంటనే స్థానిక ఏ హెచ్ ఏ లని సంప్రదించి వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఎస్ సుబ్బారావు ఏహెచ్ఎలు అప్పారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణంతో రైతుకు మేలు

### – మాస్టర్ ట్రైనీ తోట రమణ





**నరసన్నపేట, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో గొరువల్లి. రఘునాథరావు ప్రకృతి వ్యవసాయ రైతు వరి పొలంలో 15.00 ఎకరాలకు జిల్లేడు ద్రావణం డ్రోన్ తో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. జిల్లేడు ద్రావణం పిచికారి చేయడం వల్లన వరి పంటలో రసం పీల్చే పురుగుల నివారిస్తాయి. అలాగే పంట గ్రోత్ పెరిగి, చేను నల్లగామారి ,గింజ నాణ్యత పెరిగి మొక్కకి నత్రజని, భాస్వరం పొటాషియం అందిస్తుంది. ముఖ్యంగా రసాయన ఎరువుల లేని లోటు తీరుస్తుంది. అలాగే డ్రోన్ వల్ల రైతుకు ఖర్చు తగ్గుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రోన్ సహాయంతో స్ప్రేయింగ్ చేయవచ్చుఅని ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ రైతుకు ప్రకృతి వ్యవసాయంపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కే రాజేశ్వరమ్మ, కమలమ్మ, రమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## "డ్రగ్స్ వద్దు బ్రో " శ్రీ జ్ఞాన జ్యోతిలో అవగాహన కార్యక్రమం




**నరసన్నపేట, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మారుతి నగర్ 2లోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో శనివారం" డ్రగ్స్ వద్దు బ్రో " అవగాహన ఈగల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, హానికర ప్రభావాలు, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారము వచ్చే శిక్షలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ నుండి దూరంగా ఉండటం వలన భవిష్యత్తు సురక్షితంగా అవుతుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డ్రగ్స్ అవరోధమని, డ్రాగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థులకు ఈగల్ టీమ్ మెంబర్ కె. రామచంద్రం, ఏ ఎస్ ఐ, ఎస్.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు ఈగల్ క్లబ్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 సంప్రదించాలని సూచించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ఈగల్ క్లబ్ గురించి ఉద్దేశించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు వెలమల భాస్కర రావు , బోర రామారావు , తర్ర సత్యనారాయణ , పాగోటి లక్ష్మీ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగాం లో స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర



నందిగాం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వారు నెలలో ప్రతి మూడో శనివారం నాడు " స్వాచంధ్ర – స్వర్ణాంధ్ర" ఈ యొక్క ప్రతిష్టకమైన కార్యక్రమమును ప్రతిఒక్కరూ భాగ్యసామ్యులు కావలెను అని పిలుపునిచ్చారు కావున ఇందులో భాగంగా ఈ రోజు అనగా శనివారం నాడు శాఖా గ్రంథాలయం నందిగాంలో గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కిరణ్ అధ్యక్షతన " స్వాచంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రంథాలయం చుట్టుప్రకల పరిసరాల్లో చెత్తని తొలిగించి, గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బి. సింహాచలం గారు, రాములమ్మ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలి

### ప్రిన్సిపాల్ బి.వెంకట లక్ష్మి



**పలాస, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటలక్ష్మి కోరారు.ఇండియన్ రెడ్ క్రాస్,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హరిజన వీధి పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యురాలు సి.హెచ్ ధనలక్ష్మి శనివారం కళశాల ప్రాంగణంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధులుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు తప్పని సరిగా రక్త పరీక్షలు చేయించుకొని,రక్తహీనత ఉంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఇటీవల కాలంలో రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ కేసుల గణనీయంగా పెరుగుతున్నాయని దీనికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆధునిక సాంకేతికతతో కీమోథెరపీ,రేడియోథెరపీ ఇమ్యూనోథెరపీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ పై విజయానికి నివారణ, అవగాహన,పరిశోధన ముఖ్యమైనవని అన్నారు.ఈ సందర్భంగా 120 మంది విద్యార్థినులకు హిమోగ్లోబిన్,రక్తపోటు,డయాబెటిస్ వంటి పరీక్షలు నిర్వహించి ఐరన్,క్యాల్షియం,విటమిన్,బి.కాంప్లెక్స్, ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు,అధ్యాపకులు ఎం.శ్రీనివాస్ పట్నాయక్,పి.వెంకటరమణ, దీపకుమారి,గ్రంథాలయాధికారి బి.నర్సింహులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను ఇష్టంగా చదవడమే విజయ రహస్యం

### చరిత్ర అధ్యాపకుడు ఎన్ చిన్నారావు



**నరసన్నపేట, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** చరిత్రను కష్టంగా కాకుండా ఇష్టంగా చదవడమే ద్వారానే విజయం సాధించగలమని చరిత్ర విషయ నిపుణుడు ఎన్ చిన్నారావు తెలిపారు . శనివారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ' చరిత్ర– సివిల్స్ సన్నద్ధత" అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన విద్యార్థులతో మాట్లాడుతూ పట్టుదలతో ముందుకు వెళితే విజేతలవుతారని తెలిపారు .విజయ పథంవైపు నడిపించే లక్షణాల్లో ఉత్తమమైనది ఆశయమని అదే చోదక శక్తిగా మారి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు.ప్రణాళికబద్ధంగా ప్రిపరేషన్ సాగిస్తేనే విజయం సాధ్యమేనన్నారు .ప్రామాణిక పుస్తకాలు మొదలు.. ఇంటర్నెట్ ఆధారంగా తాజా పరిణామాలపై విశ్లేషణాత్మకంగా పట్టు సాధించాలన్నారు . డిగ్రీ స్థాయి నుండి ప్రేపరషన్ మొదలు పెట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకులు వై పద్మనాభ రావు, కే రాము, ఎన్ రమణ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు బంద్

నరసన్నపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం (22-09-25) నుంచి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్టు నరసన్నపేట డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు. ఫీజు రీయింబర్స్ సకాలంలో జరగక అధ్యాపకులకు జీతాలు , భవనాలకు అద్దెలు చెల్లించడం కష్టంగా మారుతుందని వారు అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు.

## పలాసలో రైలు నుంచి దిగిన చిన్నారి శిశుగృహానికి




**పలాస, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్‌లో తల్లిదండ్రులు లేకుండా తిరుగుతున్న చిన్నారిని అధికారులు గుర్తించి శిశు గృహానికి తరలించారు.శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి పలాస స్టేషన్‌లో ఒక బాలుడు (వయసు సుమారు 3 సంవత్సరాలు) ఒంటరిగా దిగాడు.ఈ విషయాన్ని ప్రయాణికులు 139 నంబరు ద్వారా సమాచారం ఇవ్వగా,అక్కడే ఉన్న ఆర్పీఎఫ్ సిబ్బంది బాలుడిని చైల్డ్ హెల్ప్‌లైన్ కి అప్పగించారు.తల్లిదండ్రుల గురించి విచారించినా ఎవరూ ముందుకు రాలేదు.ఆ బాలుడు ఏమి చెప్పలేకపోవడం తో వివరాలు తెలియ రాలేదు.అనంతరం బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది ఆ చిన్నారిని శ్రీకాకుళంలోని అరసవల్లి శిశుగృహంలో చేర్పించారు. బాలుడికి సంబంధించి తల్లిదండ్రులు లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,శ్రీకాకుళం వారిని సంప్రదించాలని అధికారులు కోరారు.

## స్వస్త్ నారీ స శక్త్ పరివార్ అభియాన్

**టెక్కలి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** 20 దేశ వ్యాప్తంగా ఆరోగ్య రూపురేఖలను మార్చడం,దేశ వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు, 8వ జాతీయ పోషణ మాసోత్సవ ప్రారంభం మరియు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన క్రింది ప్రసూతి ప్రయోజనాలు కల్పించాలని ముఖ్య ఉద్దేశ్యం తో మరియు ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తి వంతమైన కుటుంబం ఉండాలని ఉద్దేశ్యం తో దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ "అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యవంతమైన మహిళలు, కుటుంబం ఉండాలని ఉద్దేశ్యం తో రాష్ట్రం లో ప్రారంభించటం జరిగింది. ఆ ఉద్దేశ్యం తో టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలతో శనివారం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి లో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ "అనే కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు మరియు సూపరడెంట్ సూర్యారావు ప్రారంభించటం



జరిగింది.ఈ కార్యక్రమం లో హనుమంతు రామకృష్ణ, మామిడి రాము,కోళ్ల లవకుమార్,పోలాకి షణ్ముఖ రావు, మెండ దమయంతి, పొన్నాడ రాజారావు,పరపటి చిన్నయ్య రెడ్డి,దల్లి ప్రసాద్ రెడ్డి, రెయ్యి ప్రీతీష్ చంద్ర,కోళ్ల కామేష్, పంగ వసంత్, ప్రఫుల్ల కుమార్ పరిడ,సోదిముడి కిరణ్, సాధు జోగారావు, పొట్నూరు చిరంజీవి మరియు నాయకులు,కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక

శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక

శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక

శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక

## సుందర శ్రీకాకుళం అందరి లక్ష్యం కావాలి

**-లి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ పునకర్ దినకర్, ఎమ్మెల్యే శంకర్**

**-లి పెద్ద గనగల్లవానిపేట సాగర తీరంలో స్వచ్ఛ పర్వ కార్యక్రమం**



**శ్రీకాకుళం రూరల్, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** సుందర శ్రీకాకుళం నిర్మాణం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని కలెక్టర్ స్వప్నిల్ ధ్రు పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ లు పిలుపునిచ్చారు. మండలంలోని గనగల్లవానిపేట సాగర తీరంలో స్వచ్ఛ పర్వ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపులో భాగంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. అందులో భాగంగానే పార్కులు, పాఠశాలను, సాగర తీరాలు, గ్రామాల్లో అపారిశుధ్యం లేకుండా చెత్తను శుభ్రపరుస్తున్నట్టు వివరించారు. ముఖ్యంగా మురికి మీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరి దేశమంతటా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులో మొదటి స్థానంలో నిలబడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఇందులో భాగస్వామ్యం కావాలని చెప్పారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో ఫ్రైడే ను ఫ్రైడే గా పాటించాలని కోరారు. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్య స్థాపనకు స్వచ్ఛభారత్ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు.

## మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి

**-లి క్యాన్సర్ పేషెంట్ కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.12 లక్షలు అందజేత**

**-లి ఎమ్మెల్యే శంకర్ పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ పత్రిక ఛానల్ జర్నలిస్టు భార్యకు క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 12 లక్షల రూపాయలను శుక్రవారం అందజేశారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ రోగి పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో చేసిన కృషికి పలువురు అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే పనితీరును ప్రశంసించారు. నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేకు వివరించారు.

## ఆర్ట్స్ కళాశాలలో టూరిజం అవగాహన సదస్సు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల, జిల్లా పర్యాటక సంస్థ సంయుక్తంగా కళాశాలలో టూరిజం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల టూరిజం విభాగ అధ్యక్షుడు డాక్టర్ కే. శ్రీరాములు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తాజ్ మహల్, గోల్కొండ, అజంతా-ఎల్లోరా వంటి ప్రసిద్ధ పర్యాటక స్థలాల వివరాలు, దేశ ఆర్థిక అభివృద్ధిలో టూరిజం పాత్రపై ఉపన్యాసాలు జరిగాయి. జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు విద్యార్థులకు టూరిజం రంగంలో కెరీర్ సాధన సూచించారు. ఈ సదస్సులో వరలక్ష్మి టూరిజం, ఆర్. శ్రీనివాసులు చరిత్ర, సి. హెచ్. చలమయ్య జియోగ్రఫీ, ఏ. సూరిబాబు ఇంగ్లీష్, మణికుమార్ ఇంగ్లీష్, శకుంతల పాలిటిక్స్ తదితర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీమద్ విరాట్ విశ్వకర్మ కు ఘనంగా నిమజ్జన కార్యక్రమం



**హిరమండలం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** హిరమండలం మేజర్ పంచాయతీలోని లోని బ్రాహ్మణ వీధిలో గత17 వ తేదీన జరిగిన విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ భగవాన్ కు మూడు రోజులపాటు శ్రీ కామాక్షి స్వర్ణకార సేవా సంఘం ఆధ్వర్యంలో అఖండ భజనలు, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు మూడు రోజులు పూజలు అందుకున్న అనంతరం స్వామివారికి శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వీధుల్లో నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు.

## పచ్చని మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని రక్షిద్దాం.సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రోహెచ్.ఎం.బి.రమాదేవి



**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్, 20 మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామం లోని మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో చదువుతున్న విద్యార్థి -విద్యార్థిని లకు మొక్కలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పచ్చని మొక్కలు ను నాటి పర్యావరణ పరిరక్షణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, సక్షం జిల్లా కన్వీనర్, సామాజిక వేత్తబీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి,పిపిఎవి మండల గౌరవ అధ్యక్షులు, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ హెచ్.ఎం.బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామారావు,పి.లక్ష్మణరావుబీటి.ఉపేంద్ర మరియు విద్యార్థి -విద్యార్థీనీలు పాల్గోన్నారు.

## వంశధార నిర్వాసితులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలి

**"ప్రాజెక్టుల నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరావు సింహాచలం"**



**హిరమండలం, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** వంశధార నిర్వాసితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని, శాసనసభలో స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు ప్రస్తావించకపోవడం అన్యాయమని, ప్రాజెక్టుల నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరావు సింహాచలం అన్నారు, 2023 ఆగస్టు 10వ తేదీన ప్రాజెక్టులపై యుద్ధభేరి కార్యక్రమం లో భాగంగా ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గా ఉన్న నారా చంద్రబాబునాయుడు గారు శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో భాగంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే వంశధార నిర్వాసితులందరికీ స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి మీ అందరికీ న్యాయం చేస్తానని ప్రజలందరూ సమక్షంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటిన వంశధార నిర్వాసితులకు ఇచ్చిన హామీని మర్చిపోవడం భావ్యం కాదని ఆయన విమర్శించారు, ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఈ నియోజకవర్గానికి బాధ్యత వహిస్తున్న మామిడి గోవింద ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని గురించి అసెంబ్లీలో నిలదీయాలి అన్నారు, అంతేకాదు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 216 కోట్లు అదనపు ప్యాకేజీ ఇంకా నేటికీ 30 శాతం మందికి అందలేదని ఆయన తెలిపారు నిర్వాసితుల ఓట్లతో గెలిచినటువంటి మామిడి గోవింద రావుకు నిర్వాసితుల సమస్యలు గుర్తుకు రాకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు, నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కారం కోసం అసెంబ్లీలో నిలదీయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వాసితులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో నిర్వాసితులను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేపట్టవలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

## ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని సవర మురుకుంటి భద్ర గ్రామంలో ఉన్న ప్రభుత్వ అంగన్వాడీ భవనం స్థలం ఆక్రమించేందుకు కొంతమంది వ్యక్తులు ఇనుప కంచే ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే.. సుమారు 20 ఏళ్ల క్రితం పలాస మండలం కు చెందిన పరశురాం చౌదరి అనే వ్యక్తి స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. అప్పటినుంచి పాఠశాల నిర్మించి కొద్దికాలం వరకు విద్యాబోధన చేశారు, అయితే విద్యార్థులు తగ్గడంతో పాఠశాలను మురికింటి భద్రకు గ్రామానికి మార్చడంతో.. పాఠశాల భవనాన్ని అంగన్వాడి కేంద్రంగా వినియోగిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంగా వినియోగిస్తున్నారు.సవర జెర్రీ భద్ర గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆ భవనం ఉండే స్థలం తమదని కంచి ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే దీనిపై సిపిఐ నాయకులు లండ వెంకట్రావు, పలువురు స్థానికులు కలిసి విషయాన్ని తాసిల్దార్ బి.పాపారావు దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు దీనిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు

## బోధన మెరుగుదలకే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు





నరసన్నపేట, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలంలో శనివారం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాద దాలినాయుడు పర్యవేక్షించారు. బాడం, ఉర్లాం, సత్యవరం, జడ్.పి.హెచ్.ఎస్ బోర్డు పాఠశాలలో జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలలో పాల్గొన్న ఉపాధ్యాయునిదేశించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ క్లస్టర్ సమావేశాలను ఉపాధ్యాయులు ఉపయోగించుకుని, మెరుగైన బోధనను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతికి అవసరమైన సలహాలు సూచనలు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులకు అందుతాయాన్నారు. ఈ సమావేశాల్లో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యత

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



పోలాకి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: పోలాకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని పరిసరాలు శుభ్రంగా చేసుకోవడం అంతర్జా బాధ్యతని అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ రక్షణ కోసం కాలుష్య నియంత్రణపై ప్రతి ఒక్కరు దృష్టి సాధించగలిగితే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని వివరించారు. అనంతరం ఎంపీడీవో , తహశీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ ఖైరి భాస్కరరావు ,డోల ప్రసాద్, గొర్లె యర్రయ్య , చిట్టి సింహచలం , కరుకోల దుష్యంత్ ,సూరపు నాని ,తార రామకృష్ణ ,గొండు మురళి ,యాగాటి లక్ష్మణరావు,కోడ తాతారావు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపీడీవో , తహశీల్దార్ , అన్ని శాఖల అధికారులు, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతయిన ఉపాధ్యాయుని మృతదేహం లభ్యం



నరసన్నపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం గోపాలపెంట గ్రామానికి చెందిన మార్పు నాగేశ్వరరావు (55)శుక్రవారం వంశధార నదిలో గల్లంతయ్యారని భార్య రమణమ్మ నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వంశధార నది పరివాహక ప్రాంతంలో శుక్రవారం అంతా గ్రామస్తులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు ఆధ్వర్యంలో గాలించగా గోపాల పెంట నదీ పరివాహక ప్రాంతంలోనే మృతదేహం లభించింది. శవ పంచనామా నిర్వహించి పోలీసులు పోస్టుమార్టం తరలించారు. నాగేశ్వరరావు గోపాలపెంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈయనకు డిగ్రీ చదువుతున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నల్లబజారుకు సిద్ధం చేసిన బియ్యం పట్టివేత

-ముందస్తు సమాచారం మేరకు కేజీబివి స్కూల్ ను ఆకస్మిక తనికీ చేసిన తహసీల్దార్.

-బ్లాక్ మార్కెట్ కు తరలించేందుకు సిద్ధం చేసిన 46 బియ్యం పేకట్లు గుర్తింపు.

-పిల్లలు పొట్ట కొడుతున్న స్పెషల్ ఆఫీసర్ రాధిక.





కొత్తూరు, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం వాసప కస్తూరిభా బాలికా విద్యాలయం (కేజీబివి)లో నల్లబజారుకు తరలించేందుకు రహస్య ప్రదేశంలో ఉంచిన 46 పేకట్లు బియ్యాన్ని కొత్తూరు తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ సిబ్బంది తో శనివారం ఆకస్మిక తనికీ చేసి పట్టుకొన్నారు. ఆదివారం నుండి విద్యాలయం కు దసరా సెలవులు కావడం వలన స్పెషల్ ఆఫీసర్ రాధిక పిల్లలు బియ్యం నల్లబజారుకు తరలించడానికి సిద్ధంగా ఉంచి నట్లు తహసీల్దార్ కె బాలకృష్ణ కు ముందస్తు సమాచారం మేరకు సిబ్బంది తో ఆకస్మిక తనికీ చేయగా రహస్య ప్రదేశంలో నిల్వ చేసిన బియ్యం పట్టుకొన్నారు. దసరా సెలవులు కావడం వల్ల చివరి రోజున స్పెషల్ ఆఫీసర్ బియ్యం తరలిస్తారని అజ్ఞాత వాసి ఇచ్చిన సమాచారం మేరకు అసలు విషయం బయట పడింది.తహసీల్దార్ బాలకృష్ణ పిల్లలు హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, తదితర రికార్డులు తనికీ చేశారు. స్టాకు రిజిస్టర్ లో 248 కిలోల బియ్యం నిల్వ ఉన్నట్లు నమోదు చేశారు. అయితే 25 కిలోల బియ్యం పేకట్లు అదనంగా ఉన్నట్లు తహసీల్దార్ బాలకృష్ణ గుర్తించారు. ఈ బియ్యం పేకట్లు ఎవరికీ తెలియకుండా రహస్య ప్రదేశంలో ఉంచి అవి ఎవ్వరికీ కన్పించకుండా వాటిపై వంటపాత్రలు , సంచులు పనికి రాని సామాన్లు కప్పిఉంచారు. వాటిని తొలగించి పరిశీలించారు. ఎప్పుడు సెలవులు వచ్చిన పిల్లలు పొట్టకొట్టిన బియ్యం నల్ల బజారుకు తరలిస్తారని ఆరోపణలు ఉన్నాయి. వసప కేజీబివి కంటాక్ట్ స్పెషల్ ఆఫీసర్ గా రాధిక విధుల్లో చేరినప్పటినుండి ఆమె చుట్టూ అవినీతి అక్రమాలుపై పలు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఈ సంఘటన పై తహసీల్దార్ బాలకృష్ణ వద్ద ప్రస్తావించగా ముందస్తు సమాచారం మేరకు కేజీబివి ని ఆకస్మికంగా తనికీ చేయగా రహస్య ప్రదేశంలో 46 పేకట్లు నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. రికార్డులు పరిశీలించగా 248 కిలోల బియ్యం నిల్వ ఉన్నట్లు నమోదు చేశారని , అదనంగా 46 పేకట్లు బియ్యం ఉన్నాయని అన్నారు. వాటిని సీజ్ చేసినట్లు వెల్లడించారు. పూర్తి నివేదిక రూపొందించి, జిల్లా కలెక్టర్ సమగ్ర శిక్ష ఎపిసి కి పంపించనున్నట్లు తెలిపారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




మెలియాపుట్టి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డి ఆర్ డి ఏ పిడి. పి. కిరణ్ కుమార్ కోరారు. శనివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్నారు. గ్రామములో పచ్చదనం కొరకు మొక్కలు నాటారు. అలాగే డస్ట్ బిన్ ఏర్పాటు చేశారు. డస్ట్ బిన్ లోనే వ్యర్థ పదార్థాలు వేయాలన్నారు. ఆయన మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్య వంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట పరిశుభ్రత గా ఉంచాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై గ్రామములో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో. శ్రీనివాసులు, ఉపాధి ఏపీవో. టి రవి, వెలుగు ఏపిఎం. త్రినాధమ్మ, ఎం ఈ ఓలు. ఎస్ దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు,టిడిపి నాయకులు. రేఖానవాసు యేరుసు శ్రీనివాస్ రెడ్డి, బసవ పరమేశ్వర రెడ్డి, గాలి శ్రీను, పంచాయతీ కార్యదర్శి కిషోర్, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కోసం యోగక్షేమ పూజలు



సారవకోట, సెప్టెంబర్ 20 ,మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ కొనుతుల మణమ్మ శనివారం సారవకోటలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగక్షేమాల కోసం మరియు ఈయన ఇంకా దేశానికి సేవ చేయాలని వికసిత్ భారత్ కావాలని ఆలయ అర్చకులు పురోహితులు సోమేశ్వరరావు చే పలు పూజా కార్యక్రమాలు చేశారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### డి ఆర్ డి పి డి..కిరణ్ కుమార్




మెలియాపుట్టి, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని డి ఆర్ డి పీడీ. పి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలో వెలుగు, ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్, అక్షర ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర జ్ఞానం లోపించడం వలన ప్రజలు అనేక రకాలుగా మోసాలకు గురవుతున్నార న్నారు . ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారినప్పుడే సమాజం ప్రగతి బాటలో పయనిస్తుందన్నారు. మహిళలు చదవడం రాయడం నేర్చుకుంటే వారి స్థితిగతులు మెరుగుపడతాయి అన్నారు. వయోజనులైన నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత వాలంటీర్దేనన్నారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జ్ ఎంపీడీవో ఎస్. శ్రీనివాసులు, వెలుగు ఏపిఎం. త్రినాధమ్మ, ఏపీఓ. టి .రవి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు టి .పార్వతి, రిసోర్స్ పర్సన్ . సంపతి రావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.